కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 12 డిసెంబర్ 2025 | 16 పేజీలు








## మొదటి విడత పోలింగ్

2లో

# ప్రశాంతం..

**ఐదు మండలాలలో 79.57 శాతం పోలింగ్ .. కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత.. మొత్తం 1,11,148 ఓట్లలో పోలైన ఓట్లు 88,442**

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 11, ప్రభాతవార్త : రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగింది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్లకు ఓటు వేసే అవకాశం కల్పించారు. గ్రామాలలో వృద్ధులను, వికలాంగులను ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రాలకు తరలిం చారు. పంచాయతీ ఎన్నికల్లో ఓటు వచ్చిన యువతీ యువకులు ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. మొదటి విడతలో జరుగుతున్న వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్, చందుర్తి, రుద్రంగి, కోనరావుపేట మండలాల పరిధిలోని గ్రామాలలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులు పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

## ఎన్నికలలో అత్యుత్సాహంగా పోలీసుల పనితీరు



16లో


## ప్రజల ఆశీర్వాదంతోనే మంత్రిని అయ్యాను



16లో

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి,ప్రభాతవార్త : పలుమార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ, ధర్మపురి నియోజకవర్గ ప్రజల వెంట ఉన్నానని, వారి ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర మంత్రిని అయ్యానని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.




2లో

కొడిమ్యాల, ప్రభాతవార్త: ప్రస్తుత పంచాయతీ ఎన్నికల తీరు మారింది. ప్రజాభిప్రాయం కన్నా ఎన్నికల్లో ధనం, మద్యం పంపిణీయే ఫలితాన్ని శాసిస్తుంది. ప్రలోభాల వలలో చిక్కు కున్న ఓటర్లు మంచి, చెడు, అభివృద్ధి, భవిష్యత్తు ఆలోచించే స్థితిలో లేరు. ఈ పాపం ఎవరిది...? అక్రమ మార్గాల్లో పెద్ద మొత్తంలో సంపాదించి కోట్లు కొల్లగొట్టి ఎన్నికల వేళ ఖర్చు చేసి గెలిచే వారిదా, విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ బహిరంగంగానే నోట్లు పంచుతూ ఓటర్లను సంతలో పశువుల్లా టక్కున రిటైల్గా కొనుగోలు చేస్తున్న వారిదా...? ప్రజలకు అందుబాటులో ఉండటం సేవాతత్పరత, నిజాయితీ, అభివృద్ధి ఇవేవి ఆలో చించకుండా ఒక్కరోజు ప్రలోభానికి లొంగిపోయి ఓట్లు వేసే ఓటర్లదా ఎవరిది అన్న ప్రశ్నకు సరైన సమాధానం దొరకని స్థితి.

# జిల్లాలో మొదటి విడత పోలింగ్ ప్రశాంతం

**ఐదు మండలాలలో 79.57 శాతం పోలింగ్**

**కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత**

**మొత్తం 1,11,148 ఓట్లలో పోలైన ఓట్లు 88,442**



**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగింది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్లకు ఓటు వేసే అవకాశం కల్పించారు. గ్రామాలలో వృద్ధులను, వికలాంగులను ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రాలకు తరలించారు. పంచాయతీ ఎన్నికల్లో ఓటు వచ్చిన యువతీ యువకులు ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. మొదటి విడతలో జరుగుతున్న వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్, చందుర్తి, రుద్రంగి, కోనరావుపేట మండలాల పరిధిలోని గ్రామాలలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులు పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక గ్రామాలలో అదనపు బలగాలను మోహరించి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించారు. మధ్యాహ్నం పోలింగ్ అనంతరం 2 గంటలకు ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించారు. ఆ తర్వాత ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించారు. మొత్తం మొదటి విడతలో 85 గ్రామ పంచాయతీలు ఉండగా తొమ్మిది గ్రామాల్లో సర్పంచులు 237 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ గరీమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బిగితే, అదనపు కలెక్టర్ నగేష్ లు సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ 79.57 శాతం నమోదు అయింది. చందుర్తి, కోనరావుపేట, రుద్రంగి, వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్ మండలాల్లో పోలింగ్ నిర్వహించారు. ఐదు మండలాల్లో కలిపి మొత్తం 1,11,148 ఓట్లు ఉండగా, 88,442 పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 79.57 శాతం పోలింగ్ నమోదు అయింది. మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం.. వేములవాడ రూరల్ మండలంలో మొత్తం ఓటర్లు 18,825 మంది ఉండగా, 15,525మంది ఓటు హక్కు వినియో గించుకు న్నారు. 82.47 శాతం నమోదు అయింది.కోనరావుపేట మండలంలో మొత్తం ఓటర్లు 34,641 మంది ఉండగా, 28,420 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 82.04 శాతం నమోదు అయింది. చందుర్తి మండలంలో మొత్తం ఓటర్లు 28,094 మంది ఉండగా, 21,823 మంది ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. 77.68శాతం నమోదు అయింది.వేములవాడ అర్బన్ మండలంలో మొత్తం ఓటర్లు 18,492 మంది ఉండగా, 14,687 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 79.42 శాతం నమోదు అయింది. రుద్రంగి మండలంలో మొత్తం ఓటర్లు 11,096 మంది ఉండగా, 7,987 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 71.98 శాతం నమోదు అయింది.

# పల్లె పోరు రసవత్తరం

**సర్పంచ్ పదవే లక్ష్యంగా రాజకీయం**

**కాంగ్రెస్ పార్టీలో రెబల్స్ మధ్య తీవ్ర పోటీ**

**తగ్గేదే లేదంటున్న బీఆర్ఎస్, సిపిఎం, సిపిఐ అభ్యర్థులు**

**చలిని సైతం లెక్కచేయకుండా విస్తృత ప్రచారం**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 11 :** మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా పల్లె పోరు రసవత్తరంగా మారింది. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితా అనంతరం వారి గుర్తులు కూడా కేటాయించడంతో పోటీకి సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. మండలంలో మొత్తం 24 గ్రామ పంచాయతీలు ఉండగా ఒక గ్రామ పంచాయతీలో ఎన్నిక నిలిచిపోవడం, రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కావడంతో ప్రస్తుతం 21 గ్రామపంచాయతీలో ఎన్నిక జరుగు తోంది. 21 గ్రామపంచాయతీలకు సర్పంచ్ అభ్యర్థులుగా 64 మంది,142 వార్డులకు 361 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరంతా ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఎవరికి వారే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. సర్పంచ్ స్థానాలకు పోటీపడుతున్న అభ్యర్థుల రాజకీయం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ముఖ్యంగా అధికార పార్టీ అయిన కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులతో పాటు రెబెల్స్ కూడా సర్పంచ్ పోటీకి రంగంలో దిగారు. పాపకొల్లు, పడమట నర్సాపురం, కాకర్ల, బేతాళపాడు, గుండ్లరేవు, మాచినేనిపేట తండా, కరివారిగూడెం, అన్నారుపాడు పలు పంచాయతీల్లో కాంగ్రెస్ రెబల్స్ రాజకీయాన్ని వేడెక్కిస్తున్నారు. ఎవరికి వారే కాంగ్రెస్ పార్టీ మాదే అంటూ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేసుకుంటున్నారు. సూరారం, కొమ్ముగూడెం పలు పంచాయతీల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్ పదవిని కైవసం చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. సిపిఎం, సిపిఐ పార్టీలు కూడా తమ సత్తాను చాటేందుకు గుండెపుడి, కొత్తూరు పలు గ్రామాల్లో సర్పంచ్ స్థానాలకు అభ్యర్థులను ఎన్నికల బరిలో దింపి విజయమే లక్షయంగా తగ్గేది లేదంటూ ముందుకు సాగుతున్నారు. ఇదిలా ఉండగా పలు గ్రామాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, తెలుగుదేశం పార్టీలు కలిసి కొంత మంది సర్పంచ్ అభ్యర్థులను బలపరుస్తున్నారు. పల్లెల్లో స్థానికంగా ఉండే రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా, ఎన్నికల బరిలో నిలిచిన సర్పంచ్, వార్డు సభ్యులకు అన్ని పార్టీలు ఆయా గ్రామాల్లో అండగా నిలుస్తూ పోటీ పడుతున్నారు. గుర్తులు కేటాయింపు జరిగిన వెంటనే అభ్యర్థులు ప్రచారం కోసం హడావిడిగా అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వణికిస్తున్న చలిని సైతం లెక్కచేయకుండా రాత్రి సమయంలో కూడా ఇంటింటి ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు. అనుమతులు తీసుకొని వాహనాలతో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అభ్యర్థుల పరిధిలో తమ గ్రామాల్లో ప్రచారం కోసం రంగురంగుల పోస్టర్లు తయారు చేసుకొని ప్రచారానికి అనుకూలంగా వాడుతున్నారు. ఊళ్ళల్లో ఎటు చూసినా ప్రతి గల్లీలో ప్రచార గ్రూపులు కనిపిస్తున్నాయి. ఓటర్లను తమ అనుకూలంగా మార్చు కునేందుకు ఇంటింటికి తిరిగి అభ్యర్థులు తమకు ఓటు వేసి గెలిపించాలంటూ వేడుకుంటున్నారు. గ్రామీణ పల్లె వాతావరణం కావడంతో గ్రామాల్లోని రైతులు, రైతు కూలీలు ఉదయాన్నే పొలం పనులకు వెళుతుంటారు. వీరి సమయానికి అనుకూలంగా తెల్లవారు జామునంచే ప్రచారాన్ని అభ్యర్థులు ప్రారంభిస్తున్నారు. సాయంత్రం అర్ధరాత్రి దాకా ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలోపడ్డారు. సర్పంచ్ తో పాటు వార్డులకు పోటీ చేసే అభ్యర్థులు కూడా గెలుపే లక్షయంగా ఖర్చుకు వెనకాడటం లేదు. పలు గ్రామాల్లో ఆర్థిక స్తోమత లేని అభ్యర్థు లు సైతం అప్పులు చేస్తున్నారు. పోలింగ్ తేదీ నాటికి ప్రచారం కోసమే అభ్యర్థులకు లక్షల్లో ఖర్చయ్యే పరిస్థితి కనిపిస్తుంది. ప్రధానంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి లక్ష్యంగా బలపరుస్తున్న రాజకీయ పార్టీల అండతో పాటు అభ్యర్థుల వ్యక్తిగత బలం కారణంగా పల్లెల్ని పంచాయితీ రాజకీయం కమ్మేసింది.

# కావేరిలో తప్పిన ప్రమాదం...

**అప్రమత్తమైన ప్రయాణికులు.. ప్రైవేట్ ట్రావెల్స్ లో తరచూ ప్రమాదాలు.. ఫిట్నెస్ లేకపోవడమే కారణమా.?**

**కొత్తగూడెం, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** హంగు ఆర్భాటాలు... లగ్జరీ లుక్.. వీటికి తోడు సుఖ ప్రయాణం సురక్షిత ప్రయాణం ఎలాంటి అలుపు సొలుపు లేకుండా గమ్యస్థానాలకు చేరుస్తాం.. అంటూ ప్రకటనలు చేయడం... ప్రయాణికులను ఆకర్షించేలా బస్సులను అందంగా డెకరేట్ చేస్తూ... ప్రజల ప్రాణాలతో ప్రైవేట్ ట్రావెల్ బస్సుల యజమానులు చెలగాట మాడుతు న్నారు... అని చెప్పడంలో ఎలాంటి సందేహం ఉండదు. ఎందుకంటే ఇటీవల కాలంలో ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సు మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధం మవడంతో అందులో ఉన్న ప్రయాణికులు సజీవ దాహం అయ్యారు ఆ సంఘటన మరువకముందే ప్రయాణికులకు మరో భయంకరమైన సంఘటన ఎదురయింది అకస్మాత్తుగా బస్సులోకి పొగలు రావడంతో అందరూ కేకలు వేశారు వెంటనే అప్రమత్తమై డ్రైవర్ చెప్పి బస్సును పక్కకు నిలిపి బస్సు దిగి పరుగులు తీశారు కొద్దిసేపు ఏం జరుగుతుందో ఏమో తెలియక అయోమయంలో పడ్డారు ఎందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... భద్రాచలం నుండి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ కావేరి ట్రావెల్ బస్సు గురువారం భద్రాచలం నుంచి బయలుదేరి సాయంత్రం పాల్వంచకు చేరుకుంది. పాల్వంచ నవభారత్ సమీపంలోకి రాగానే ఆకస్మికంగా బస్సు వెనుక భాగం నుంచి పొగలు వచ్చి బస్సు మొత్తం నిండిపోయింది దీంతో చేరుకున్న ప్రయాణికులు అసలు ఏం జరుగుతుందో ఏమో తెలియక వెంటనే అప్రమత్తమై డ్రైవర్ కు సమాచారం అందించారు ఇది గ్రహించిన డ్రైవర్ వెంటనే బస్సును నవభారత్ వద్ద పక్కకు నిలిపివేయడంతో ప్రయాణికులతో పాటు డ్రైవర్ కూడా బస్సు దిగి పరుగులు తీశారు. కొద్దిసేపు ఏం జరుగుతుందో ఏమో తెలియని అయోమయంలో పడ్డారు ప్రైవేట్ ట్రావెల్ బస్సు సంఘటనలు తరచుగా జరుగుతూ ఉండటం తో ప్రయాణికులు మరింత భయాన్ని పుట్టించింది. ఫిట్నెస్ లేకపోవడమే కారణమా.? ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ఫిట్నెస్ లేకపోయినా సరే స్టిక్కరిం గ్లు చేసి పెయింటింగ్ లు వేసి కొత్త బస్సుల తీర్చిదిద్దుతున్నారు. బస్సుల కాలపరిమితి అయిపోయినా కానీ ఇతర ప్రాంతాల నుంచి తక్కువ ధరకు బస్సులు కొనుగోలు చేసి అక్కడి రిజిస్ట్రేషన్ తోనే బస్సులను తెలుగు రాష్ట్రాల్లో నడుపుతున్నారని ఆరు పనులు లేకపోలేదు అయితే బస్సుల ఫిట్నెస్ తో పాటు వాటికి సంబంధించిన పత్రాలు బస్సు కాలపరిమితి అన్నిటిని చూడాల్సిన రవాణా అధికారులు పట్టించుకోకపోవడంతో యదేచ్ఛగా ప్రైవేట్ ట్రావెల్ బస్సులో తిరుగుతూ ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. కొన్ని ప్రైవేట్ ట్రావెల్ బస్సులకు విండో అద్దాలు కూడా సరిగా ఉండడం లేదని రవాణా శాఖ నియమ నిబంధనలు పాటించకుండా ఒకే నెంబర్ ప్లేట్ పై రెండు మూడు బస్సులను నడుపుతున్నారని పలువురు చెప్తున్నారు.

# ప్రలోభాల పాపం ఎవరిది...?..

**డబ్బు, మద్యం పంపిణీతో ప్రలోభాల ఎర..**

**పెట్టుబడి లాభం పొందికలా రాజకీయాలు..**

**ప్రలోబాల గురించి పట్టించుకోని అధికార యంత్రాంగం..**

**విలువలు గల రాజకీయాలకు పాతర..**

**మద్యం, ధనమే గెలుపును శాసిస్తుందా..?**

**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో ప్రస్తుత పంచాయతీ ఎన్నికల తీరు మారింది. ప్రజాభిప్రాయం కన్నా ఎన్నికల్లో ధనం, మద్యం పంపిణీయే ఫలితాన్ని శాసిస్తుంది. ప్రలోబాల వలలో చిక్కు కున్న ఓటర్లు మంచి, చెడు, అభివృద్ధి, భవిష్యత్తు ఆలోచించే స్థితిలో లేరు. ఈ పాపం ఎవరిది...? అక్రమ మార్గాల్లో పెద్ద మొత్తంలో సంపాదించి కోట్లు కొల్లగొట్టి ఎన్నికల వేళ ఖర్చు చేసి గెలిచే వారిదా, విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ బహిరంగంగానే నోట్లు పంచుతూ ఓటర్లను సంతలో పశువుల్లా టక్కున రిటైల్గా కొనుగోలు చేస్తున్న వారిదా...? ప్రజలకు అందుబాటులో ఉండటం సేవాతత్పరత, నిజాయితీ, అభివృద్ధి ఇవేవి ఆలో చించకుండా ఒక్కరోజు ప్రలోభానికి లొంగిపోయి ఓట్లు వేసే ఓటర్లదా ఎవరిది అన్న ప్రశ్నకు సరైన సమాధానం దొరకని స్థితి. డబ్బులున్నాయి పదవి కావాలి కాబట్టి కొనుగోలు చేసి గెలుస్తాం. ఓట్లను ఉచితంగా అడగటం లేదుగా అయినా మా గురించి తెలిసే గెలిపిస్తున్నారుగా అన్న రాజకీయ వ్యాపారుల ప్రశ్నకు సమాధానం దొరకదు. అసమర్థుడు, అవినీతి పరుడు అని తెలిసి చిన్న మొత్తాన్ని పుచ్చుకుని పెద్ద తప్పు చేస్తున్న ఓటర్ల నుంచే మార్పు రావాలి. ఎన్నికల వేళ ఐదేండ్ల భవిష్యత్తును ఆలోచించాలి. అధికార యంత్రాంగం ప్రలోబాల గురించి పట్టించుకునే స్థితిలో లేదు. ఖర్చుకు నిబంధన, పరిమితి అన్న పదాలు అపహాస్యం అవుతున్నాయి. మూడు నుంచి 400పైన ఓట్లున్న గ్రామ పంచాయతీలలో రూ. 10 లక్షల నుంచి రూ.20 లక్షల ఖర్చు చేస్తున్నారంటే పరి స్థితి ఏవిధంగా ఉందో ఆలోచించవచ్చు. 2019 పంచాయతీ ఎన్నికల్లో 400 పై చిలుకు ఓట్లున్న గ్రామ పంచాయతీలలో ముగ్గురు అభ్యర్థులు సర్పంచ్ స్థానానికి పోటీ పడి ఒకరు ఎక్కువో, తక్కువో రూ. 60 లక్షలు ఖర్చు చేశారు. ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలలో కొడిమ్యాల సర్పంచ్ స్థానానికి పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్, ప్రచారాలు ఇతరాల పేరిట చేసే ఖర్చు పరిమితి లేకుండా పోయింది. అయినా ఇంతగా ఎందుకు ఖర్చు చేస్తున్నారంటే ఇతరత్రా సంపాదనలకు సర్పంచ్ పదవి అదనపు అర్హతగా రాజకీయ నేతలు ప్రజాప్రతినిధుల వద్ద పైరవిలకు రాస్తాగా ఉప యోగపడుతుందని భావించి ఖర్చు చేస్తున్నారు. ఇప్పుడు రాజకీయాల్లో పెట్టుబడి, లాభాలు అన్న ఆలోచనతోనే సాగుతున్నాయి. ఎంత పెట్టుబడి పెడితే పదవి వస్తుంది, ఆ తర్వాత పెట్టిన పెట్టుబడి ఎలా తిరిగి వస్తుంది, పెట్టుబడి పోనూ లాభం సంగతేమిటి అన్న ఆలోచనతోనే ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. ఈ విషయంలో సర్పంచ్ మొదలు ఎంఎల్ఏ, ఎంపిల వరకు ఇదే ఆలోచన. సామాన్యులు సేవాతత్పరులు, అభివృద్ధి కాముకులు ఇక ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కనిపించడం లేదు. ఒకవేళ ధైర్యం చేసి సేవ చేశాం, నిజాయితీగా ఉన్నాం గెలిపిస్తారులే అనుకుని పోటీ పడితే డిపాజిట్లు గల్లంతవుతున్నాయి. విలువ గలిగిన రాజకీయాలకు దాదాపు పాతరపడింది. ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల కోలాహలం నడుస్తుంది. నామినేషన్ నాటి నుంచే మద్యం పంపిణీ మొదలైంది. ఓటర్లను తమ వైపుకు తిప్పు కునేందుకు విపరీతంగా మద్యం పంపిణీ చేస్తున్నారు. ఎన్నికలు సమీపించే కొద్ది ప్రలోబాలు మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఈ పరిస్థితు లలో జరిగే ఎన్నికలు ప్రజాభిప్రాయాన్ని ప్రతిఫలించలేవు. ఎవరు ఎక్కువ ప్రలోభాలకు గురి చేస్తే వారికి గెలుపు దక్కుతుండడంతో బరిలో నిలిచిన వారు ఖర్చు చేయడం పైనే దృష్టి సారించారు. ఎన్నికలు ఈ పరిస్థితికి రావడానికి కారణం అధికార యంత్రాంగమో, ప్రజలో లేదా బరిలో నిలిచి విచ్చల విడిగా ఖర్చు చేస్తున్న వారో ఎవరిదో కానీ ఈ దుస్థితికి ముగింపు పలకాలని కొందరు విశ్లేషకుల మాట. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నీతి, నిజాయితీతో పని చేసే వారిని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పల్లెల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం, సంక్షేమం, అభివృద్ధి తదితర విషయాలను దృష్టిలో ఉంచుకొని విజ్ఞతతో ఆలోచించి ఓటు వేస్తే రానున్న ఐదేండ్లలో గ్రామాభివృద్ధి, పల్లె ప్రశాంతత వెల్లివిరుస్తుంది.



# స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

కార్పొరేషన్ పరిధిలోని స్వర్ణకార సంఘం ప్రతినిధులు బెంగాలీ వర్కర్ల వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. ఈ మేరకు వారు గురువారం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. స్వర్ణకారుల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ స్థానిక స్వర్ణకారుల వృత్తి రక్షణ నాది సహా ప్రభుత్వ బాధ్యత. మీ సమస్యలు నా సమస్యలే. తక్షణ పరిష్కారం కోసం చర్యలు ప్రారంభిస్తా" అని స్పష్టం చేశారు. అవసరమైన అధికారులతో చర్చించి స్థానిక స్వర్ణకారుల హక్కుల రక్షణ, వృత్తి భద్రత, జీవనోపాధి కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించడంపై స్వర్ణకార సంఘం సభ్యులు



కొండపర్తి నరహరి, నగేష్ లు సంతృప్తి వ్యక్తం చేసి ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక పరిజ్ఞానంతో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు

**ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక పరిజ్ఞానంతో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయని, ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని తుర్కల మద్దికుంట గ్రామానికి చెందిన ఒక 33 సంవత్సరాల మహిళ గత కొంతకాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ ఉంది. దీంతో ఆమెను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్ సాయి ప్రసాద్ జనరల్ సర్జన్ చూసి అడ్మిట్ చేసి అన్ని రకాల పరీక్షలు చేశారు. స్కానింగ్‌లో ఈమెకు అపెండెక్స్ అని తేలడంతో వెంటనే వైద్య బృందం ల్యాప్రోస్కోపిక్ ద్వారా సర్జరీ చేయడం జరిగింది. అదేవిధంగా కూనారంకు చెందిన ఒక 21 సంవత్సరాల యువకుడు గత రెండు సంవత్సరాలుగా కుడి వైపు కడుపులో తీవ్రమైన నొప్పితో బాధపడడం జరిగింది. ఇతను కూడా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ సాయిప్రసాద్ సూచనల మేరకు అన్ని రకాల పరీక్షలు చేసుకోగా స్కానింగ్‌లో గ్లాడ





బ్లాడర్‌లో రాళ్లు ఉన్నాయని తెలియడం జరిగింది. వెంటనే స్పందించిన వైద్య బృందం లాప్రోస్కోపిక్ ద్వారా ల్యాప్ కోలాసిస్టెక్టమీ సర్జరీ చేయడం జరిగింది. సర్జరీ చేసిన వైద్య బృందం డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ విష్ణు చంద్రిక, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రామం, డాక్టర్ స్వాతి, రేడియాలజీ వై ద్యులు డాక్టర్ సుప్రియ, డాక్టర్ సంధ్యారాణిలను ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.

# మృతిచెందిన అభ్యర్థి సర్పంచ్‌గా విజయం

**వేములవాడ అర్బన్ మండలంలో చోటు చేసుకున్న సంఘటన**

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:**



సర్పంచ్ ఎన్నికలలో విచిత్ర సన్నివేశం చోటు చేసుకుంది. మృతి చెందిన అభ్యర్థి గెలుపొందడంతో అధికారుల తర్జనభర్జన. సర్పంచ్ ఎన్నికలలో భాగంగా వేములవాడ అర్బన్ మండలం చింతల్ ఠాణా ఆర్ఆర్ కాలనీ సర్పంచ్ గా చర్ల మురళి నామినేషన్ వేసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఎన్నికలు ఇంకో నాలుగు రోజులు ఉన్న సమయంలో ప్రచారాన్ని నిర్వహించి ఇంటికి వచ్చిన మురళి గుండెపోటుతో మృతి చెందాడు. అయితే గ్రామంలో గురువారం సర్పంచ్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో మృతి చెందిన మురళి తన సమీప ప్రత్యర్థిపై సుమారు 378 ఓట్ల ఆధిక్యత సాధించి గెలుపొందారు. నామినేషన్ అనంతరం మురళి మరణించడంతో గ్రామస్థులు ఆయనకే ఓటు వేసి నివాళులు అర్పించినట్లు గ్రామంలో చర్చ మొదలైంది. అయితే మృతి చెందిన మురళి సర్పంచ్ గా గెలుపొందడంతో ఎన్నికల ఫలితంపై ఏం చేద్దామనే అంశంపై అధికారులు తర్జనభజన పడుతున్నారు. గ్రామానికి ఇన్చార్జి జిల్లా కలెక్టర్ చేరుకొని అధికారులతో చర్చించారు. కాగా ఇంకా తుది నిర్ణయాన్ని మాత్రం వెల్లడించలేదు

# ఉద్యోగం వదిలి ప్రజాసేవకోసం వచ్చా..

***బచ్చన్నపేట, డిసెంబరు 11 ప్రభాతవార్త :***

అంగన్వాడీ టీచర్ ఉద్యోగంకు రాజీనామా చేసి ప్రజా సేవకై వచ్చానని, ప్రజలు, మహిళలు ఆదరించి బచ్చన్నపేట సర్పంచ్‌గా గెలిపించాలని కోరుతూ కర్రె కౌసల్య ఓటర్లను కలిసి ఒక్కతే విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం ఇందిరానగర్ ఇంటింటా ప్రచారంలో ఆమె మాట్లాడుతూ ఊరి సమస్యలు పరిష్కరించాలన్న ఆశయంతో ఈ నిర్ణయం తీసుకున్నానని అన్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్వాహణ, డ్రైనేజీ కాల్వల మరమ్మత్తు, రోడ్లపైకి మురుగు నీరు రాకుండా చర్యలు, వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా కృషి చేస్తామన్నారు. పాలకులు మారుతున్నా బచ్చన్నపేటలో ప్రజలు ఇబ్బందులకు గురికావడం తప్పడం లేదన్నారు. అందుకే ఊరి బాగుకోసం సర్పంచ్‌గా పోటీ చేస్తున్నామన్నారు. నా ఉద్యోగం పోయినా పర్వాలేదని ముందుకు వచ్చి నీతి నిజాయతీగా ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో ఓట్లు అడుగుతున్నానని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు తనను ఆదరించి... ఆశీర్వదించి సర్పంచ్ గెలిపించాలని కోరారు. ప్రచారంలో యువత, మహిళలు,యువత తనకు మద్దతు ప్రకటించాలని వేడుకున్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల అభివృద్ధి

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

***సంగెం, డిసెంబర్ 11, ప్రభాతవార్త***

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరుపల్లి, కాపుల కనపర్తి, ఆశలపల్లి, గవిచర్ల, రామచంద్రాపురం, లోహిత, షాపూర్, తీగరాజుపల్లి, సోమ్లాతండా, కొత్తగూడెం, తిమ్మాపురం, నరసానగర్, ఏలుగూరు స్టేషన్, బికోజినాయక్ తండ, ఎలుగురు రంగంపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే సర్పంచులు, వార్డు నెంబర్లుగా గెలిపించి తమ గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుచుకొని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకోవాలని ఆయన అన్నారు. త్వరలోనే రాష్ట్రంలో నూతన పింఛన్లను మార్చి 31 తర్వాత అర్హులైన లబ్ధిదారులకు కొత్త పింఛన్లను అందిస్తామని, గత ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు 2500 పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని మహిళలు ఎలాంటి అపోహలకు గురికావద్దని ఆయన అన్నారు. రైతులకు మూడు కోట్ల 67 లక్షల రుణమాఫీ చేశామని, అదేవిధంగా రైతులకు 18 లక్షల 50వేల సన్న వడ్ల బోనస్ త్వరలోనే తమ అకౌంట్లోకి జమ చేస్తుందని ఆయన అన్నారు. గత ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలతోపాటు ఇతర హామీలను కూడా దశలవారీగా పూర్తిగా అమలు చేసి తీరుతుందని, గత కెసిఆర్ కుటుంబ పాలనలో చేసిన అప్పులకు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు 6, 500 కోట్లు చెల్లిస్తుందని ఆయన తెలిపారు. నాడు కేసీఆర్ సంక్షేమాల పేరుతో రాష్ట్రాన్ని దోచుకొని వేలకోట్లకు అధిపతి అయ్యాడని ఇంతవరకు ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి సంపాదించని సంపాదన దోచుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాడని నాటి కెసిఆర్ పాలనపై రేవూరి గాటుగా విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు రెండవ విడత త్వరలోనే మంజూరు చేస్తామని, ప్రతి ఒక్క అర్హులైన పేదవారికి పార్టీలకు అతీతంగా రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఇండ్లు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రతిపక్షాలు చేస్తున్న ప్రేలారోపణలు ఎవరు నమ్మవద్దని వారి మాటలను నమ్మి మోసపోయి ఓటును దుర్వినియోగం చేసుకోవద్దని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి అత్యంత అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## నేరాలు-దారుణాలు

# దుబాయి నుంచి కోమా పేషెంట్‌ను తెప్పించండి

**దుబాయిలో కోమాలో జగిత్యాల జిల్లావాసి**

**స్పందించిన రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై విభాగం**

**నిమ్స్ లో వైద్య చికిత్సకు జి. చిన్నారెడ్డి హామీ**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**





దుబాయిలో కోమాలో ఉన్న తన భర్త ఆరెల్లి గంగరాజంను ఇండియాకు తెప్పించాలని జగిత్యాల జిల్లా, జగిత్యాల రూరల్ మండలం పొలాసకు చెందిన రాజవ్వ ఇటీవల హైదరాబాద్ బేగంపేట ప్రజా భవన్ లో ఖిసీఎం ప్రవాసీ ప్రజావాణి లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట దరఖాస్తు చేశారు. గుండె సంబంధిత ఆరోగ్య సమస్యతో అకస్మాతుగా అపస్మారక స్థితిలోకి జారిన గంగరాజం (64) నవంబర్ 12 నుంచిదుబాయి అల్‌గెసిస్ లోని ఆస్టర్ హాస్పిటల్ లో కోమాలో ఉన్నాడు. వెంటనే స్పందించిన తెలంగాణ ప్రభుత్వ జిఏడి ఎన్నారై విభాగం దుబాయి లోని ఇండియన్ కాన్సులేట్ తో సంప్రదింపులు జరిపింది. తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి సహకారంతో, పేషెంట్‌కుటుంబ సభ్యులు సీఎం ప్రజావాణి ఇంచార్జి, తెలంగాణ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డా. జి. చిన్నారెడ్డినికలిశారు. పేషేంట్ దుబాయి నుంచి హైదరాబాద్ చేరుకున్న తర్వాత నిమ్స్ హాస్పిటల్ లో వైద్యం అందించాలని అయనసంబంధిత అధికారులను ఆదేశించారు. పేషేంట్ గంగరాజం కుమారుడు జలంధర్, దుబాయి లోనే ఉండటం వలన దగ్గరుండి సపర్యలు చేస్తున్నారు. దుబాయి లోని తెలంగాణ సామాజిక సేవకులు రవి డేవిడ్ ఇండియన్ కాన్సులేట్, కంపెనీ యాజమాన్యం, హాస్పిటల్ తో సమన్వయం చేస్తున్నారు.

# అదుపుతప్పి బోర్ వెల్ లారీ బోల్తా

**ధర్మపురి, ప్రభాతవార్త**



జగిత్యాల నుండి ధర్మపురి వైపు వస్తున్న బోర్ వెల్ లారీ మార్గ మధ్యలో మండలంలోని ఆక్సాయిపల్లె గ్రామ శివారుణ అదుపుతప్పి గురువారం బోల్తా పడింది. బోర్ వెల్ లారీలో డ్రైవర్ తో పాటు మరో ఇద్దరు వ్యక్తులు వస్తుండగా ఆక్సాయిపల్లె సమీపన గుట్ట మూల మలుపు వద్ద వాహనం అదుపుతప్పడంతో బోల్తా పడింది. అందులో ఉన్న ముగ్గురు వ్యక్తులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

# పేద విద్యార్థినికి పదివేల ఆర్థిక సహాయం అందచేత

**తరిగొప్పుల, డిసెంబరు 11 ప్రభాతవార్త :**

తరిగొప్పుల మండలపరిధిలోని బొంత గట్టు నాగారం గ్రామానికి చెందిన ఇరుగు కనకయ్య కూతురు మెరీనా నిరుపేద కుటుంబంలో పుట్టి చదువుపై మక్కువతో ఉన్నత ప్రతిభ కనబరిచి ఈ సంవత్సరం అక్టోబర్ నెలలో ఎంబిబిఎస్ సీట్ సాధించింది. తన డాక్టర్ కల నెరవేరడానికి డబ్బులు అవసరంకావడటంతో సరస్వతీ పుత్రికకు కరుణించని లక్ష్మీ కటాక్షం అనేశీర్షిక ప్రచురితమైన కథనంపట్ల చూసి చలించి అదే గ్రామ వాస్తవ్యుడైన సల్ల యాదగిరి, వ్యాపార నిమిత్తం హైదరాబాదులో ఉంటూ ముందుకు వచ్చి పేద విద్యార్థిని కుటుంబానికి గురువారం 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. తనలాగే అందరూ అమ్మాయికల నెరవేరడానికి ముందుకు వచ్చి సాధ్యమైనంత వరకు చేయూత అందించి సహకరించాలని కోరారు.

# సజావుగా మెదటి విడత పోలింగ్ నిర్వహణ పూర్తి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ..**







**మేడిపల్లికోరుట్ల, ప్రభాతవార్త :** జిల్లాలోని మొదటి స్థానంలో విడత 7 మండలాల్లోని గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతా వరణంలో సజావుగా నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. గురువారం మేడిపల్లి మండల కేంద్రంలోని కొండాపూర్ గ్రామం, భీమారం మండల కేంద్రంలోని కమ్మరిపేట, కోరుట్ల మండలంలోని సంగెం, నాగులపేట్, ఐలాపూర్ గ్రామాల్లో కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వ హించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీలో ఉన్న సర్పంచి, వార్డు సభ్యుల అభ్యర్థుల జాబితాను పరిశీలించారు. గ్రామ పంచాయతీల పరిధిలో ఓటర్ల సంఖ్య పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఒకటి తర్వాత ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రం లోపలికి అనుమతించకూడదని ఎన్నికల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి, డిపివో రఘువరన్, జిల్లా నోడల్ అధికారులు, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, ఎమ్మార్వో లు, ఎంపిడివోలు తదితరులు ఉన్నారు.

# కోరుట్ల వార్త

## ఓటర్ స్లిప్పును నమిలిన వృద్ధుడు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన పిట్టల వెంకటి అనే వ్యక్తి గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా ఓటు వేసేందుకు వచ్చాడు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు తన ఎన్నికల ప్రూఫ్ ను చూసి సర్పంచ్, వార్డు మెంబర్స్ కు ఓటు వేసేందుకు ఆ వ్యక్తికి ఓటర్ స్లిప్పులను ఇచ్చారు. దీనితో పిట్టల





వెంకటి అనే ఓటు వేయకుండా ఒక ఓటర్ సిప్లను నోట్లో వేసుకొని నమిలి మింగగా, మరొక ఓటర్ స్లిప్పును నెమలి ఉంచి వేశాడు. ఓటు వేయకుండా ఓటు హక్కును దుర్వినియోగం చేసి ఓటర్ స్లెప్పులను వృధా చేయడంతో ఇది గమనించిన పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. మద్యం మత్తులో ఇట్టి పనికి పూనుకున్నట్లు సమాచారం.

## ప్రశాంతంగా ముగిసిన గ్రామపంచాయతీ ఎన్నికలు

**కోరుట్ల మండలంలో 78.79 శాతం పోలింగ్ నమోదు**





**కోరుట్ల రూరల్కథలాపూర్, భీమారంమేడిపల్లి, ప్రభాతవార్త :** కోరుట్ల మండలంలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని 15 గ్రామాల్లో ఆయా పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఓటింగ్ ప్రక్రియను నిర్వహించారు. కోరుట్ల మండలంలో మొత్తం 78.79 శాతం, కథలాపూర్ 74.74 శాతం, భీమారం 76.67శాతం, మేడిపల్లి 77.43 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. పోలింగ్ కేంద్రానికి ఉదయం నుంచే ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. మండలంలోని ఐలాపూర్, కథలాపూర్, మేడిపల్లి, భీమారం గ్రామాల్లో నిర్వహిస్తున్న పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ రాజా గౌడ్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అడిషనల్ ఎస్పీ తో పాటు పలువురు రెవెన్యూ, పోలీస్ అధికారులు సందర్శించి పోలింగ్ ప్రక్రియను అడిగి తెలుసుకుని పలు సూచనలు ఇచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజల గుమినిగూడ పోలీసులు అప్రమత్తమై అక్కడి నుంచి వెళ్లగొట్టారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వృద్ధులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సిబ్బందిని ఏర్పాటు చేసి వారు ఓటు వేసే విధంగా చర్యలు తీసుకున్నారు.



## భీమారం సర్పంచులు వీరే

**మేడిపల్లి / భీమారం, ప్రభాతవార్త :** మొదటి విడత ఎన్నికల్లో భాగంగా భీమారం మండలంలో జరిగిన ఎన్నికల్లో సర్పంచులు గెలుపొందారు. మండలంలోని మన్నెగూడెం సర్పంచుగా దుంపల నివేదిత, కమ్మరిపేట సర్పంచుగా కోటగిరి గంగరాజు, భీమారం సర్పంచుగా చెక్కపెల్లి సంజీవ్, దమ్మన్నపేట సర్పంచుగా తొగరి గంగరాజు, రాగోజీపేట సర్పంచుగా అజితరావు, పసునూర్ సర్పంచుగా దాసరి గణేష్, ఒడ్యాడు సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్, దేశాయిపేట సర్పంచ్ గా ఇట్టేడి రాజారెడ్డి, రాజలింగంపేట సర్పంచ్ గా రాపర్తి రమేష్ లు గెలుపొందారు. మేడిపల్లి సర్పంచులు వీరే... మేడిపల్లి మండలంలోని పోరుమాల్ల సర్పంచ్ గా గుయ్య అంజన్న, తొంబర్రావుపేట సర్పంచ్ గా నల్లగంగారెడ్డి, గుండ్లపల్లి సర్పంచ్ గా తోపారపు శ్రావణి, వల్లంపెల్లి సర్పంచ్ గా రమేష్, విలయతబాద్ సర్పంచ్ గా లింబాద్రి, మాచపూర్ సర్పంచ్ గా పెటేరి రోజా లు గెలుపొందారు.

## కోరుట్ల మండల నూతన సర్పంచ్‌లు వీరే

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త**

మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కోరుట్ల మండలంలోని 15 గ్రామాల్లో నూతన సర్పంచులు గెలుపొందారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు 7గురు, బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు 6గురు, బిజెపి బలపరిచిన అభ్యర్థులు 2 గెలుపొందారు. నూతన సర్పంచులు వీరే కోరుట్ల మండలంలోని తిమ్మాయిపల్లిలో పల్లెపు సుమలత అశోక్, నాగుల పేటలో కేతిరెడ్డి గంగాజలభాస్కర్ రెడ్డి, గుమ్లాపూర్ లో రావుల్ల స్రవంతిశ్రీనివాస్, ధర్మారంలో తోట రంజిత్ రెడ్డి, కల్లూరు చిట్నేని లతా రమేష్, సర్పరాజు పల్లెలో నత్తి రాజ్ కుమార్, సంగెం లో చీటీ స్వరూప వెంకట్రావు, వెంకటాపూర్ లో ద్యాగ శ్రీనివాస్, మోహన్ రావు పేట్ లో సరికెళ్ల లతికనరేష్, చిన్న మెట్పల్లి లో ఎండి రహీం, యూసుఫ్ నగర్ పల్లి రాణీ రాజ గౌడ్, పైడిమడుగు బడుగు భూమేశ్వర్, ఐలాపూర్ ద్యావనపల్లి రామకృష్ణ, జోగిన్పల్లిలో బద్దం తిరుపతి, మాదాపూర్ లో జంగ భూలక్ష్మీ దేవేందర్ లు స్పష్టమైన ఆదిత్యతో గెలు పొందారు. వీరికి ఎన్నికల అధికారులు నియామక పత్రాలు అందజేశారు.
















## ప్రశాంతంగా పోలింగ్

**కోనరావుపేట 82.4శాతం పోలింగ్**

కోనరావుపేటరూరల్, ప్రభాత వార్త:







మండలం వ్యాప్తంగా మొదటి విడుత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని 28 గ్రామపంచాయతీలకు గాను 2 ఏకగ్రీవం కాగా, 26 సర్పంచ్ స్థానాలకు, 238 వార్డులకు గాను 92 ఏకగ్రీవం కాగా, 146 వార్డులకు పోలింగ్ నిర్వహించారు. మండల వ్యాప్తంగా 35225మంది ఓటర్లు ఉండగా 28420 ఓట్లు పోలాయ్యాయి. ఇందులో 13099 పురుషులు, 15321 మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా 82.4శాతం పోలింగ్ నమోద అయ్యింది.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులు పట్టిష్ట బందోబస్తు నిర్వహించగా జిల్లా ఎస్పీ మహేస్ బిగితే కొలనూర్ గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. కనగర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోలింగ్ కేంద్రంలో వెలుతురు సరిగా లేక ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మల్కపేటలో ఓటు వేసిన చల్మెన్వగ్రామమైన మల్కపేట గ్రామంలో వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ చల్మెడ లక్ష్మీ ృనరసింహారావు, వారి సతీమణి సునీల ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే నాగారం గ్రామంలో వేములవాడ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇంచార్జీ చెన్నమనేని వికాస్రావు, దీప ఓటు వేశారు. పన్నాల లక్ష్మారెడ్డి, సర్పంచ్, మామిడిపల్లి,బి. షేక్ యాస్మిన్ పాషా, సర్పంచ్, బావుసాయిపేట, భూక్య తిరుపతి, సర్పంచ్, గోవిందరావుపేట తండాచ, గుండ వేంకటేష్గౌడ్, సర్పంచ్, వట్టిమట్ల, బొంగు అమని, సర్పంచ్, గొల్లపల్లి(వట్టిమల్ల), భూక్య మంజుల, సర్పంచ్, కమ్మరిపేట తండా,బానోతు నరేష్నాయక్, సర్పంచ్, భూక్యరెడ్డి తండా,కోల స్వాతి, సర్పంచ్, మరిమ,అజ్మీరా జయరామ్, సర్పంచ్, అజ్మీరాతండా,ఇస్లావత్ మంజుల, సర్పంచ్, ఊరుతండా, కమ్మరి స్వప్న, సర్పంచ్, నిమ్మపల్లి,వంకాయల గౌతమి, సర్పంచ్, కొండాపూర్,మంతెన గీతాంజలి, సర్పంచ్ వేంకట్రావుపేట,సింగం శ్రీహరి, సర్పంచ్, నిజామాబాద్, మల్యాల స్వామిదాస్, సర్పంచ్, కనగర్తి, కుంటెల్లి నాగరాజు, సర్పంచ్, సుద్దా,అవురం మానస, సర్పంచ్, మంగళ్లపలి,జిన్నా అనూష, సర్పంచ్, పల్లిమక్త. అప్పాల నాగభూషణం, సర్పంచ్, నాగారం,కంది లక్ష్మీ ృ, సర్పంచ్, రామన్నపేట, జలగం అరవింద్రావు, సర్పంచ్, కొలనూర్,బొజ్జ మల్లేశంయాదవ్, సర్పంచ్, రాజన్నగొల్లపల్లి,గ్యాదపాక దీప, సర్పంచ్, మర్తనపేట,మిర్యాలకర్ బాలాజీ, సర్పంచ్, ధర్మారం,బోయిని దేవరాజు, సర్పంచ్, మల్కపేట, కోనరావుపేట,అంబటి చైతన్య, సర్పంచ్, శివంగాళపల్లి, పసుల పోశయ్య, సర్పంచ్, ఏగ్లాస్పూర్

## ఉత్కంఠ పోరులో కాంగ్రెస్ అభ్యర్థి కాశీరాం ఘన విజయం

**అధికారుల అలసత్వంపై గ్రామస్తుల ఆగ్రహం**

**ఫలితాల ప్రకటనలో తీవ్ర జాప్యం**

ప్రభాత వార్త కోనరావుపేట



స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్లో భాగంగా కోనరావుపేట సర్పంచ్ ఎన్నికల ఫలితాలు తీవ్ర ఉత్కంఠ నడుమ వెలువడ్డాయి.కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మస్కూరి కాశీరాం తన సమీప అభ్యర్థిపై 139 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి, కోనరావుపేట నూతన సర్పంచ్గా ఎన్నికయ్యారు..ఆలస్యమైన విజయోత్సవం..సర్పంచ్ ఎన్నికల కౌంటింగ్ ఉదయం ప్రారంభమైనప్పటికీ, అధికారులు, సిబ్బంది ప్రదర్శించిన తీవ్ర అలసత్వం, నిర్లక్ష్య వైఖరి కారణంగా ఫలితాల ప్రకటనలో తీవ్ర జాప్యం జరిగింది.సాధారణంగా మధ్యాహ్నం లేదా సాయంత్రం పూర్తి కావాల్సిన ప్రక్రియ, ఏకపక్షంగా రాత్రి వరకు కొనసాగింది. అధికారులపై గ్రామ ప్రజల అసహ్నకౌంటింగ్ ప్రక్రియలో అధికారుల అంతులేని అలసత్వ ధోరణి పట్ల గ్రామ ప్రజలు, విజేత వర్గానికి చెందిన నాయకులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "అధికారుల అలసత్వంతో గెలిచిన అభ్యర్థులు మంటలు కాపుకుంటూ నిలిచిపోయారు," అంటూ గ్రామ ప్రజలు తమ ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. గెలుపొందిన వార్డు సభ్యుల ఫలితాల ప్రకటన కూడా ఇదే అలసత్వంతో జాప్యం కావడాన్ని వారు తప్పుబట్టారు....రాత్రి వరకు కొనసాగిన ఉత్కంఠ..ఎట్టకేలకు, అధికారుల అలసత్వ ధోరణి నడుమ రాత్రి వరకు కొనసాగిన ఈ ఉత్కంఠభరితమైన ప్రక్రియలో మస్కూరి కాశీరాం విజయం సాధించినట్టు అధికారికంగా ప్రకటించారు. సంతోషాన్ని పంచుకున్నారు కౌటింగ్ లేట్ అయ్యేసరికి అధికారులు చలి లో వేచి చూసారు.

## ముత్తారం సర్పంచ్లు వీరే.

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలో 15 గ్రామ పంచాయతీలకు మొదటి విడత పోలింగ్ గురువారం జరిగింది. ఇందులో ముత్తారం సుదాడి రవీందర్ రావు, ఖమ్మంపల్లి నక్క రాజేశ్వరీ, లక్కారం అత్తె చంద్రమోళి, సీతంపేట ఇండ్ల క్రిష్ణవేణి, జిల్లలపల్లి గడ్డం రాజేశం, హరిపురం మెంగాని సమత, మైదంబండ బియ్యాని శివకుమార్, దరియాపూర్ రాపల్లి రాజయ్య, పోతారం ఊట్ల చరణ్, మచ్చుపేట చిలువేరు జ్యోతి, రామకృష్టాపూర్ తాని ప్రభాకర్, పారుపల్లి చొప్పరి సంపత్, అడవీ శ్రీరాంపూర్ బొంతల అన్నపూర్ణ, కేశనపల్లి పెగడ తిరుమల, ఓడేడు పోతిపెద్ది కవిత సర్పంచ్లుగా విజయం సాధించారు.

### రఘూనాథ్ పల్లి మండల గ్రామాల వారిగా పర్పంచ్ లు

***రఘునాథపల్లి. డిసెంబర్ 11***

గ్రామపంచాయిత్రి ఎన్నికల్లో భాగంగా రఘునాథపల్లి మండలంలో 30గ్రామాలకు 5ఏకగ్రీవం కాగా గురువారం 31 గ్రామాలకు సర్పంచ్, వార్డు సభ్యులకు ఎన్నికలు జరిగాయి. ఇందులో గెలుపొందిన వారిలో కోడూరు గొడిశాల లలిత సోమయ్య(బిఆర్ఎస్). గబ్బేట సర్పంచ్ కూటికంటి ఉపేంద్ర కాంగ్రెస్స కన్నయపల్లి సర్పంచ్ లోనే అంజమ్మ (కాంగ్రెస్), శివాజీనగర్ గ్రామసర్పంచ్ గా శివరాత్రి సంధ్య(కాంగ్రెస్), మల్లంపల్లి తాళ్లపల్లి పుష్పకాంగ్రెస్). శ్రీమన్నారాయణపురం సర్పంచ్గా తూడి వెంకటేష్ (బిఆర్ఎస్) నిడిగొండ బొమ్మ వీరస్వామి(కాంగ్రెస్), ఫతేషాపూర్ సర్పంచ్ అక్కినపల్లి సుజాత కాంగ్రెస్), లక్ష్మీ ృతండా సర్పంచ్ పయ్యావుల రవి(బిఆర్ఎస్). ఇబ్రహీంపూర్ సర్పంగ్ గా పోకల శ్రీనివాస్ (కాంగ్రేస్), మాదారం సర్పంచ్గా అరూర్ సరిత బీఆర్ఎస్), దాసన్నగూడెం సర్పంచ్గా లోక్కుంట్ల క్రాంతికుమార్ (కాంగ్రెస్). ఖిలాషాపూర్ సర్పంచ్గా శాగ కవిత(బిఆర్ఎస్), అయ్యవారిగూడెం పారునంది సునీత. ఈర్యానాయక్లు గెలుపొందారు.

## రుద్రారపు మోహన్ రక్తదానానికి సన్నిహితుల అభినందనలు

గోదావరిఖని , ప్రభాతవార్త:



సేవాభావంతో ముందుండే యువకుడు రుద్రారపు మోహన్ మరోసారి రక్తదానంతో మానవత్వాన్ని చాటుకున్నాడు. ఓ పాజిటివ్ రక్తం అత్యవసరంగా కావాల్సిన ఒక రోగి విషయాన్ని తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి గురువారం రక్తదానం చేశారు. ఈ సేవా మనోభావానికి మోహన్కు సన్నిహితులు, స్నేహితులు, స్థానికులు అభినందనలు తెలిపారు. స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కొండపర్తి నరహరి ప్రత్యేక అభినందనలు తెలిపారు.రక్తదానం అనంతరం మోహన్ మాట్లాడుతూ, "మనస్ఫూర్తిగా చేసిన చిన్న సహాయం కూడా ఒక ప్రాణాన్ని నిలబెడుతుంది. ప్రతి యువకుడు రక్తదానం పట్ల ముందుకు రావాలి" అన్నారు.ఈ సంఘటన యువతలో సామాజిక సేవాభావాన్ని పెంపొందించేదిగా స్థానికులు పేర్కొన్నారు. రక్తదానం ప్రేమకు, పరమార్థానికి ప్రతీకగా నిలుస్తుందని, సమాజంలో రక్తదానం అవసరాన్ని మరింత బలంగా చాటేలా మోహన్ సేవ నిలిచిపోతుందని అభిప్రాయపడ్డారు.అవసర సమయాల్లో రక్తదానం ప్రాణాలను కాపాడుతుందని గుర్తుచేస్తూ, ప్రతి ఒక్కరూ నిరక్ష్యాన్ని పక్కన పెట్టి రక్తదానంలో పాల్గొనాలని ఆయన కోరారు.

## ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు

**గ్రామాల్లో బారులు తీరిన ఓటర్లు**

**మంథని మండలంలో 84.39 శాతం పోలింగ్ నమోదు**

మంథని ప్రభాతవార్త;

మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు మంథని డివిజన్ వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిశాయి. మంథని, ముత్తారం, రామగిరి, కమాన్పూర్ మండలాలలోని పలు గ్రామాలలో గురువారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం అయ్యి మధ్యాహ్నం ఒంటిగంట కొరకు కొనసాగింది.ఒంటి గంట వరకు క్యూ లైన్ లో ఉన్న వారికీ ఓటు వేసే అవకాశం కల్పించారు అధికారులు. ఉదయం నుంచే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వచ్చారు. వృద్ధులు, వికలాంగులు సైతం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిసే వరకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు భారీగా తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో పోలింగ్ కేంద్రాల వద్ద సందడి నెలకొంది.మంథని మండలంలో 33,861 ఓట్లకు గాను 28,575 మంది వినియోగించుకోగా 84.39 శాతం పోలింగ్ నమోదు అయ్యింది, కమాన్పూర్ మండలంలో 20,145 ఓట్లకు గాను16,839 ఓటర్లు వినియోగించుకోగా 83.59 శాతంగా, రామగిరి మండలంలో 31,832 ఓట్లకు గాను24,814 ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోగా 77.96 శాతంగా, ముత్తారం మండలంలో23,197 ఓట్లకు గాను19,195 ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోగా 82.75 శాతంగా, పెద్దపల్లి నియోజకవర్గంలోని కాల్వ శ్రీరాంపూర్ మండలంలో 83.06 శాతం పోలింగ్ నమోదయ్యాయి. జిల్లావ్యాప్తంగా ఐదు మండలాలలో జరిగిన ఎన్నికల్లో 1,43,856మంది ఓటర్లకు గాను 1,18,346మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లావ్యాప్తంగా మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో 82.27 శాతం పోలింగ్ నమోదైంది. జిల్లావ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ప్రశాంతంగా ఎన్నికలు జరగడంపై అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత ఓట్లు లెక్కింపు కార్యక్రమాన్ని ఎన్నికల సిబ్బంది మొదలు పెట్టారు.



# మేడారంలో అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

### మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.






**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను, నిర్దేశ గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. గురువారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం సమ్మక్క సారలమ్మ దేవాలయ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను, దేవాలయ ప్రాంగణంలోని పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను, ఆలయ ప్రాంగణ ఫ్లోరింగ్ పనులను, రాతి స్తంభాల స్థాపన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అదనపు లేబర్ ను ఉపయోగించుకొని 24 గంటలు షిఫ్ట్ ల వారిగా పనులు చేయాలని, నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్ అధికారులు, గుత్తేదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలల్లో కాంగ్రెస్ హవా

**కట్టంగూర్, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

మొదటిదశ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గురువారం జరిగిన ఎన్నికల్లో 22 గ్రామ పంచాయతీలకు గాను మల్లారం (బిఆర్ఎస్ పార్టీ), దుగినవెల్లిలో కాంగ్రెస్పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన 20 గ్రామపంచాయతీలకు జరిగిన ఎన్నికల్లో కట్టంగూర్ సర్పంచిగా ముక్కాముల శ్యామలశేఖర్ (కాంగ్రెస్ పార్టీ రెబల్)విజయం సాధించగా, అయిటిపాముల సర్పంచిగా బెల్లి సుధాకర్ (బిఆర్ఎస్), ఈదులూరు సర్పంచిగా ఇప్పలపల్లి అనితాశ్రీను (బిఆర్ఎస్), బొల్లేపల్లి సర్పంచ్ గా వల్లపు వెంకట్ నారాయణరెడ్డి (కాంగ్రెస్ పార్టీ రెబల్), ముత్యాలమ్మగూడెం సర్పంచిగా సుంకరబోయిన సంధ్యావెంకన్న (కాంగ్రెస్ పార్టీ), నారగూడెం సర్పంచిగా కురిమిళ్ల మల్లేష్ (కాంగ్రెస్ పార్టీ రెబల్), నల్లకుంటబోళ్ల సర్పంచిగా పొన్నబోయిన సత్యనారాయణ (కాంగ్రెస్ పార్టీ), ఇస్మాయిల్పల్లి సర్పంచిగా మాద మమత సైదులు (కాంగ్రెస్ పార్టీ), గార్లబాయిగూడెం సర్పంచిగా తేలు సత్తయ్య (కాంగ్రెస్ పార్టీ), విజయం సాధించారు. అదేవిధంగా దుగినవెల్లి సర్పంచిగా మల్లెబోయిన యాదయ్య (కాంగ్రెస్పార్టీ ఏకగ్రీవం కాగా, మల్లారం సర్పంచిగా పెద్ది నాగమణిమల్లేష్ గౌడ్ (బిఆర్ఎస్ పార్టీ) ఏకగ్రీవంగా ఎన్నికయాయ్యరు. భాస్కర్లబాయి సర్పంచిగా ఎన్నా మోనిక (కాంగ్రెస్ పార్టీ), ఎరసానిగూడెం సర్పంచిగా ఆకిటి శంకర్( బిఆర్ఎస్ పార్టీ), పందెనపల్లి సర్పంచిగా కుంభం అనిల్ రెడ్డి (కాంగ్రెస్ పార్టీ), పరడ సర్పంచిగా కొలిపాక సురేందర్ గౌడ్ (కాంగ్రెస్ పార్టీ), పిట్టంపల్లి సర్పంచిగా కనకాల వాణిశేఖరులు (కాంగ్రెస్పార్టీ), పామనుండ్ల సర్పంచిగా వడ్డె మాధవి సైదిరెడ్డి (బిఆర్ఎస్ పార్టీ), చెర్వు అన్నారం గ్రామ సర్పంచిగా చిలుముల సైదులు (బిఆర్ఎస్ పార్టీ), కలిమెర సర్పంచిగా తోటకూరి జలజ యాదయ్య (కాంగ్రెస్ పార్టీ రెబల్), కురుమర్తి సర్పంచిగా దార సత్తెమ్మభిక్షం (కాంగ్రెస్ పార్టీ), మునుకుంట్ల సర్పంచిగా గెల్లి నరేష్ (కాంగ్రెస్పార్టీ) విజయం సాధించారు. రామచంద్రాపురం సర్పంచిగా కొవ్వాకుల రాంబాబు (కాంగ్రెస్ పార్టీ) విజయం సాధించారు. అనంతరం విజయ సాధించిన అభ్యర్థులు ఆయా గ్రామాల్లో భారీగా ర్యాలీలు నిర్వహించి టపాసులు పేల్చారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు..

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో తొలి విడత బసవరాజుపల్లి, పరశురాంపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పరిశీలించారు. మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభం కాగా, ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నారని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయబడినట్లు ఎస్పీ వెల్లడించారు. ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని పోలీసు బృందాలు అప్రమత్తంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. అదనపు పోలీసు సిబ్బందిని కూడా మోహరించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలు స్వేచ్ఛగా, భయభ్రాంతులకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తిగా చేసినట్లు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ వివరించారు.

# జాతీయ రహదారి 163 మల్లంపల్లి వంతెన మరమ్మత్తు.

### వాహనదారులు ట్రాఫిక్ మళ్లింపు సూచనలు పాటించాలన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** జాతీయ రహదారి 163 మల్లంపల్లి వద్ద వంతెన మరమ్మత్తు కొరకు శుక్రవారం, శనివారం ఉదయం 9.30 గంటల 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 4.30 గంటల వరకు ట్రక్స్, లారీలు, బస్సులు వ్యాన్లు, వాహనాలను గూడెంపాడు వయా పరకాల రేగొండ గాంధీనగర్ జంగాలపల్లి ద్వారా ట్రాఫిక్ మళ్లింపు చేయడం జరుగుతుందని, వాహనదారులు సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మల్లంపల్లి కెనాల్ బ్రిడ్జ్ వద్ద, పీలాలతో పాటు అబట్మెంట్ ఎ1, ఎ2 పూర్తయ్యాయి. ప్రీకాస్ట్ గ్రిడర్ల ఏర్పాటును చేపట్టుటకు, గిర్డర్ లాంచింగ్లో భారీ క్రేన్లు మరియు పెద్ద రవాణా వాహనాలను మోహరించడంతో పాటు కాస్టింగ్ యార్డ్ నుండి బ్రిడ్జ్ సైట్కు గిర్డర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని గూడెప్పాడ్ నుండి వర్కల్, రేగొండ, గాంధీనగర్, జంగాలపల్లి మీదుగా ట్రక్కులు, లారీలు, బస్సులు, వ్యాన్లతో సహా ట్రాఫిక్ను ఈ సమయాల్లో వాహనాలు మళ్లించేలా ఏర్పాటు చేసి పనులు సజావుగా జరిగేలా చూడాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కలెక్టర్ ఆ ప్రకటనలో అధికారులకు ఆదేశించారు.

# మొగుళ్లపల్లి మండల సర్పంచ్‌లు వీరే...

### -కాంగ్రెస్16, బిఆర్ఎస్ 8, బిజెపి 1 స్థానాల కైవసం..

### -84.08 శాతం పోలింగ్ నమోదు..

**చిట్యాల(మొగుళ్ళపల్లి), డిసెంబర్ 11, ప్రభాతవార్త** స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా మొగుళ్ళపల్లి మండలంలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల గురువారం ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఉదయం చలి కారణంగా పోలింగ్ కొంత మందకొడిగా సాగింది. అనంతరం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఒంటి గంట వరకు 84.08 శాతం కూలింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారి సురేందర్ తెలిపారు. మండలంలో గుడి పహాడ్, బద్దంపల్లి పల్లి గ్రామాల సర్పంచులు కుమ్మరి సాంబయ్య, బద్దం రామ్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. మిగతా 24 గ్రామపంచాయతీలకు, ఎన్నికలు నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థులుగా 83 మంది పోటీపడ్డారు. 216 మంది వార్డు సభ్యులు ఉండగా 41 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవమయ్యారు. మిగతా 175 మంది వార్డు సభ్యులకు ఎన్నికల నిర్వహించినట్లు ఎంపీడీవో సురేందర్ తెలిపారు. ఆకినపల్లి సర్పంచ్ గా కట్టంగూరు జ్యోతి సురేష్ రెడ్డి, అంకుషాపూర్ సర్పంచ్ గా కేతరాజు కవిత లింగయ్య, బంగ్లాపల్లి సర్పంచ్ గా కటంకూరి రవీందర్ రెడ్డి, చింతలపల్లి సర్పంచ్ గా కుమ్మరి నరేష్, ఎల్లారెడ్డిపల్లి సర్పంచ్గా నల్ల అరుణ, గణేష్పల్లి సర్పంచ్గా లింగంపల్లి పద్మ-తిరుపతిరెడ్డి, గుడిపహాడ్ సర్పంచ్గా కుమ్మరి సాంబయ్య ఏకగ్రీవం అయ్యారు. గుండ్లకర్తి సర్పంచిగా లింగంపల్లి సంజీవరావు, ఇప్పలపల్లి సర్పంచ్గా కేతు గ్రామంలో పల్లి శిరీష-తిరుపతిరెడ్డి, కాసులపాడు సర్పంచ్గా కురుమ ఐలయ్య, కోర్కి శాల సర్పంచ్గా అల్లే విజయ-సాంబయ్య, మెట్టుపల్లి సర్పంచి అభ్యర్థిగా మంద సుధాకర్, మొగుళ్లపల్లి సర్పంచ్గా చాట్ల విజయ- రవీందర్, ములకలపల్లి సర్పంచిగా నాంపల్లి శ్రీవాణి-రమేష్, మొట్లపల్లి సర్పంచ్గా వెంకట్ రెడ్డి, నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్గా దూకిరి మల్లయ్య,, పర్లపల్లి సర్పంచ్గా జోరుక సదయ్య, పాత ఇస్సిపేట బోయ గట్టయ్య, పెద్ద కోమటిపల్లి సర్పంచ్గా నస్పిడి ఇంద్ర, పిడిసిల్ల సర్పంచ్గా నైనా కంటి మమత-ప్రభాకర్ రెడ్డి, పోతుగల్లు సర్పంచ్గా బిజెపి అభ్యర్థి ఎలేటి తిరుపతి ఎన్నికయ్యారు. వేములపల్లి సర్పంచ్గా ఆరెల్లి రమేషులు ఎన్నికైనట్లు ఎంపీడీవో సురేందర్ తెలిపారు. ఇది ఇలా ఉండగా రంగాపురం సర్పంచ్ అభ్యర్థుల మధ్య టై అవడంతో తిరిగి లెక్కింపు జరుపుతున్నారు.

# రెండో విడత పోలింగ్ సందర్భంగా ప్రచార కార్యక్రమాలు నిషేధం.

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ జిల్లాలో ఈ నెల 14న ఎన్నికలు జరుగనున్న వెంకటాపూర్ మండలం పరిధిలో ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసేంత వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటాపూర్ మండలం పరిధిలో 44 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో పై ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఎం.సి.సి. బృందాలు, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 12వ తేదీ శుక్రవారం సాయంత్రం 5.00 గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకు పై మండలాల్లో మద్యం షాపులను, కల్లు దుకాణాలను మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## జిల్లాలో మొదటి ఫేజ్ పోలింగ్ 78.65శాతం

### మొత్తం 60, 361 ఓట్లల్లో పోలైన ఓట్లు 47,472.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికల పోలింగ్ 78.65 శాతం నమోదు అయింది. గోవిందరావుపేట, ఎస్.ఎస్. తాడ్వాయి, ఏటూరు నాగారం మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం 60,361 ఓట్లు ఉండగా, 47,472 పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 78.65 శాతం పోలింగ్ నమోదు అయింది. మండలాల వారిగా ఓటర్లు నమోదు అయిన పోలింగ్ శాతం. గోవిందరావుపేట మండలంలో మొత్తం ఓటర్లు 20,402 మంది ఉండగా, 15,501 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 75.98 శాతం నమోదు అయింది. ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలో మొత్తం ఓటర్లు 16,680 మంది ఉండగా, 13,928 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## అధికార పార్టీ అభ్యర్థులనేగెలిపించాలి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

అధికార పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న వారిని మాత్రమే సర్పంచులుగా గెలిపించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. గురువారం మండలంలోని పొత్తూరు, కందికట్కూర్, ఒగులాపూర్, వల్లంపట్ల, వెల్జీపూర్, గొల్లపల్లి, వెంకట్రావుపల్లి, సోమారంపేట, రేపాక గ్రామాల్లో సుడిగాలి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికార పార్టీ వాళ్లనే సర్పంచులుగా గెలిపిస్తే గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి సాధిస్తాయన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపుల్లో ప్రాధాన్యతనిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఏమాత్రం పట్టించుకోలేదని, పంచాయతీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పంచాయతీల బలోపేతానికి చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. అభివృద్ధి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి వాటిని అమలు చేస్తున్నదని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రచార కార్యక్రమాల్లోఆయా గ్రామాల సర్పంచు అభ్యర్థులు జెరిపోతుల పద్మపరశురామ్(పొత్తూరు), యాస శైలజ తిరుపతి (కందికట్కూర్), ముక్కిస వసంతకేశవరెడ్డి(ఓబులాపురం), నాయిని నవీన్



కుమార్ (వెల్జీపూర్), కడగండ్ల శిరీషతిరుపతి (గొల్లపల్లి), చల్లా నవీన్ రెడ్డి (వెంకట్రావుపల్లె), కేతిరెడ్డి భారతమ్మ లక్ష్మారెడ్డి (సోమారంపేట), కాత మల్లేశం (రేపాక), ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఇరుమళ్ల నర్సయ్య, కొరిమె శ్రీనివాస్, ఎడ్ల సుగుణాకర్ రెడ్డి, తిరుపతి, కనక రాజు, దయాసాగర్, మల్లయ్య, శంకర్, పార్టీ నాయకులు అలువాల కోటి, ఎలగందుల ప్రసాద్, ఆకుల వెంకన్న, తీగల భాగ్యలక్ష్మి ్మ, జ్యోతి, కంకణాల రాంప్రసాద్ రెడ్డి, గుండె వెంకటేశం, బొజ్జ శ్రీనివాస్, బాల్ రెడ్డి, రాజేశ్వర్, ముత్తవ్వ, స్వామిరెడ్డి, కనుకా రెడ్డి, వేణు, కె. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## యువ అభ్యర్థికే యువజన సంఘాల మద్దతు



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

ఇల్లంతకుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా యువ నాయకుడు మామిడి రాజుకు మద్దతుగా యువజన సంఘాల నాయకులు నిలిచారు. అభ్యర్థి రాజు గతములో గ్రామంలో అనేక సంక్షేమ కార్యక్రమాల్లో ముందుండి నడిచిన గొప్పనాయకునికి మద్దతుగా నిలిచి ప్రచారములో పాల్గొంటున్నట్లు పలువురు యువ నాయకులు పేర్కొన్నారు.

## మల్లుగారి కి సేవారత్న పురస్కారం

**గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పురస్కారం**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండల కేంద్రంలోని మా వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లు గారి నర్సా గౌడ్ కు సేవారత్న పురస్కారం లభించింది. గురువారము వృద్ధుల హక్కుల రక్షణ దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాద్ రవీంద్రభారతి వేదికగా జరిగిన 9వ తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా నర్సా గౌడ్ సేవారత్న పురస్కారం అందుకున్నారు. వృద్ధుల సంక్షేమం, మానవతా సేవలకు అంకితంగా పనిచేస్తున్న సేవలను గుర్తిస్తూ ప్రతిష్టాత్మక పురస్కారం ప్రదానం చేశారు. కార్యక్రమలో పదవీ విరమణ పొందిన్యాయమూర్తి బి. చంద్ర కుమార్ ప్రభుత్వ కార్యదర్శి అనిత రామచంద్రన్, మహిళా, శిశు, వికలాంగులు మరియు వయోవృద్ధుల




సంక్షేమ శాఖ, తెలంగాణ ప్రభుత్వంపి. సుధాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎం. కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎన్. వి. ఎస్. ఎస్. ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే బి. శైలజ, ప్రొఫెసర్ మసన చన్నప్ప లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట మండలంలో కాంగ్రెస్ పైచేయి.

**రాజాపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త.**

రాజపేట మండలంలో సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపై చేయి సాధించింది. 23 గ్రామ పంచాయతీలకు గానుకాంగ్రెస్ పార్టీ 11, బీఆర్ఎస్ పార్టీ 7, బీజేపీ 1 సాధించారు. ఏకగ్రీవంగా కాంగ్రెస్, బీ ఆర్ఎస్ పార్టీ చెరొకటి పొందారు. గెలుపొందిన వారు ఇలా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచులు..కాల్వపల్లి ఇంజ లక్షి ్మ, బసంతాపురం మెండు రత్నమాల, జాల గంధ మల్ల నవనీత నరసింహులు, పాముకుంట రంగా నరేష్ గౌడ్, నర్సాపురం ఎమ్మ శిరీష నాగరాజు, చల్లూరు భీమగాని రూప బాల నర్సయ్యగౌడ్, పారుపల్లి మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, నెమిల పులి రాజు, దూది వెంకటాపురం నడిమింటి నరేష్, సోమారం గొలుసులు అనూషయాకుబ్ , కొండ్రెడ్డి చెరువు ఉప్పరీ నరేష్, బీఆర్ఎస్ సర్పంచులు..బూరుగుపల్లి చింతల సంపత్, లక్ష ్మక్కపల్లి ఇండ్ల రాజయ్య, సింగారం కొండ ప్రమీల పందరి, రఘునాధపురం పల్లె సంతోష్ గౌడ్, న్యూ జాల రాకూర్ లావణ్య ధర్మేందర్ సింగ్, రేణికుంట కర్రె వెంకటేశం, కుర్రారం బొడ్డు భాస్కర్ ఎన్నికయ్యారు. బీజేపీ 1 రాజాపేట కోయ మధు ఎన్నికయ్యారు. బొందుగుల, బేగంపేట కౌంటింగ్ కొనసాగుతున్నది.

## ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవ ర్యాలీలు నిషేధం

**నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:**

సిరిసిల్ల జిల్లాలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఓట్ల లెక్కింపు పక్రియ సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని, కౌంటింగ్ కేంద్రల వద్ద ఎక్కువ మందిని ఉండకుండా చర్యలు తీసుకున్నామన్నారు. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ)



అమలులో ఉందని మొదటి విడత ఎన్నికల ఫలితాలు ప్రకటించినప్పటికీ, గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, సభలు, బైక్ ర్యాలీలు, డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు. ఎంసీసీ అమల్లో ఉన్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని , నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని తెలిపారు. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.

## నూతన సర్పంచులు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా**

మండలంలో గురువారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ఆయా గ్రామాలలో నూతనంగా గెలుపొందిన సర్పంచులు వీరే 1 అంకంపల్లి కొత్తూరు లక్షి ్మ2. ఆరెపల్లి గరుడ లక్షి ్మ3. ఇప్పలపల్లె :జిన్న రామచంద్రారెడ్డి 4. లక్షీ ్మపురం: మేకల లావణ్య జనార్దన్ రెడ్డి 5. ఎదులపూర్ :మామిడి లత అశోక్6. ఆశన్న పల్లె: మోహన్ 7. మడిపల్లి: రాణి మోహన్8.జాఫర్ ఖాన్ పేట్: యాదగిరి జ్యోత్స్న శ్రీనివాస్..9. పెద్దంపేట: దామ సునీత స్వామి10.మడిపల్లి కాలనీ :తీగల నాగరాజ్ 11. కిష్టంపేట: పురుషోత్తం భాగ్య రవీందర్12. తారుపల్లి :గాజనవేన స్వరూప సద1్య3. పెద్ద రాతుపల్లి :రవిశెట్టి లత సారయ్య 14.చిన్నరాతుపల్లి :ఒల్లాల శ్రీనివాస్ 15. మంగ పేట: ఆకుల శ్రీనివాస్ 16. పెగడపల్లి :ఆరేల్లి రమేష్ 17.పందిళ్ళ : మిట్టపల్లి కొంరయ్య 18. కూనారం : మంథెన రాజ1్య9. మొట్లపల్లి :తుల మనోహర్ రావు20. మిర్జం పేట : పోశాల శైలజ సదానందం 21. మల్యాల : భూసి సదాశివరెడ్డి22. వెన్నంపల్లి : కలవేన రమ రమేష్ 23. గంగారం:రేకుల జ్యోతి రఘు24. శ్రీరాంపూర్: బంగారి రమేష్ లు విజయం సాధించారు






















# ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవ ర్యాలీలు నిషేధం

కొనసాగుతున్న ఓట్ల లెక్కింపు పక్రియ

గ్రామాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

## -జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లాలో జరుగుతున్న తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఓటర్లు ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఓట్ల లెక్కింపు పక్రియ సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎక్కువ మందిని ఉండకుండా చర్యలు తీసుకున్నారు.సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎం సి సి) అమలులో ఉందని మొదటి విడత ఎన్నికల ఫలితాలు ప్రకటించినప్పటికీ,



గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు ఇప్పుడే విజయోత్సవ ర్యాలీలు, సభలు, బైక్ ర్యాలీలు, డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు. ఎం సి సి అమల్లో ఉన్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలనినియమాలను అతిక్రమించే ఏ చర్యనైనా సహించేది లేదని. ఉల్లంఘనలు జరిగితే వెంటనే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని,ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.

## ఘనంగా ప్రణబ్ ముఖర్జీ జయంతి

### సీఎం రేవంత్, మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఏం పి వంశీకృష్ణ నివాళి

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకుని గురువారండిల్లీ లో ఆయన ప్రతిమ వద్ద తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక–ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఘనంగా నివాళులు అర్పించారు. పుష్పగుచ్ఛాలు సమర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు.తరువాత మంత్రి వివేక్ మాట్లాడుతూ,"ప్రణబ్ ముఖర్జీ ప్రజాసేవకు అంకితభావం, దేశ పరిపాలనలో చూపిన దూరదృష్టి అపూర్వం. ఆయన సహనం, సంయమన రాజకీయాలు



ఈ తరానికి ఆదర్శం" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో డా. మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## జిల్లాలో మొదటి విడత పోలింగ్ శాతం 77.68

**మొదటి విడతలోమొత్తం 2,18,194 ఓట్లలో**

**పోలైన ఓట్లు 1,69,846**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు మొదటి విడత గురువారం ప్రశాంతంగా జరిగాయి.జగిత్యాల జిల్లాలో మొదటి విడత ఎన్నికలు ఏడు మండలాల నిర్వహించగా కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల మెట్పల్లి ఇబ్రహీంపట్నం మల్లాపూర్ అలాగే వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి కథలాపూర్ భీమారం మండలాలలో నిర్వహించారు. కాగా మొదటిదపా గ్రామపంచాయతీ ఎన్నికలలో 122 గ్రామపంచాయతీలు ఉండగా 4 గ్రామపంచాయతీ ఏకగ్రీవం కాగా 118 గ్రామపంచాయతీలలో ఎన్నికలు నిర్వహించారు .అంతేకాకుండా 1172 వార్డులు ఉండగా 349 వార్డులు ఏకగ్రీవం కాగా మిగతా 823 వార్డులకు ఎన్నికలు నిర్వహించారు.కాగా ఉదయం7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు పోలింగ్ నిర్వహించగా పోలింగ్ 77.68 శాతం నమోదు అయింది. కాగా మొదటే దాపా నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలలో7 మండలాల్లో కలిపి మొత్తం ఓట్లు 2,18,194 ఉండగా పోల్ 1,69,846 ఓట్లు పోలయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 77.68 శాతం పోలింగ్ నమోదు అయింది.మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం..భీమారం మండలంలో మొత్తం ఓటర్లు 17,577మంది ఉండగా, 13,476 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 76.67 శాతం నమోదు అయింది.ఇబ్రహీంపట్నం మండలంలో మొత్తం ఓటర్లు 30,465 మంది ఉండగా, 23,802 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 78.13 శాతం నమోదు అయింది. కథలాపూర్ మండలంలో మొత్తం ఓటర్లు 37,516 మంది ఉండగా, 28,042 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 74.75 శాతం నమోదు అయింది.కోరుట్ల మండలంలో మొత్తం ఓటర్లు 31,243 మంది ఉండగా, 24,617 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 78.79 శాతం నమోదు అయింది.మల్లపూర్ మండలంలో మొత్తం ఓటర్లు 41,103 మంది ఉండగా, 32,913 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 80.07 శాతం నమోదు అయింది.మేడిపెల్లి మండలంలో మొత్తం ఓటర్లు 24,251 మంది ఉండగా, 18,777 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.43 శాతం నమోదు అయింది.మెట్ పెల్లి మండలంలో మొత్తం ఓటర్లు 36,039 మంది ఉండగా, 27,859 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.3 శాతం నమోదు అయింది.కాగా ఉదయం నుండి ఓటర్లు పోలింగ్ బూత్లలో బారులు తీరారు పోలింగ్ సమయం మధ్యాహ్నం ఒంటిగంట అయిపోయినాక పోలింగ్ బూత్ లోకి వెళ్లిన ఓటర్లకు టోకెన్లు ఇవ్వడంతో ఓటు వేశారు. కాగా కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో ఓ వ్యక్తి ఓటు వేసిన అనంతరం పోలింగ్ బూతులోనే సర్పంచు కు సంబంధించిన బ్యాలెట్ పేపర్ను నెమలి మింగగా వార్డు మెంబర్ సంబంధించిన బ్యాలెట్ పేపర్ నమిలి ఉంచివేశారు. కాగా అతను మద్యం మత్తులో ఉన్నట్లు సమాచారం. అలాగే కోరుట్ల మండలం చిన్న మెట్పల్లిలో నాలుగో వార్డ్ సంబంధించిన వార్డు మెంబర్ లకు సమానం ఓట్లు రావడంతో టాస్ వేయగా తిరుపతి అనే వ్యక్తి గెలుపొందారు. అలాగే ఇబ్రహీంపట్నం మండలంలో వార్డ్ మెంబర్ అభ్యర్థి చక్రవాహనంపై వస్తుండగా అది సమయంలో పోలీసు వాహనం డోర్ తెరవడంతో ప్రమాదవశాత్తు అభ్యర్థి కిందపడగా చేతికి గాయమైంది దీంతో పోలీసులు వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రాత్రి 9 తరువాత కూడా కొన్ని గ్రామాలలో సర్పంచ్ వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు ఇంకా కొనసాగుతుంది. కాగా జిల్లాలో మొదటిదపాలు జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# మొదటి దప ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

**కాంగ్రెస్ సర్పంచులు 55 మంది ..బి ఆర్ ఎస్ సర్పంచులు**

**28 మంది బి జె పి సర్పంచులు 16 మంది ఇతరులు**

**17 6 గ్రామాల ఫలితాలు పూర్తికాలేదు**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లాలో గ్రామపంచాయతీ మొదటి దప జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ సర్పంచులు అధిక సంఖ్యలో గెలుపొందారు. జగిత్యాల జిల్లాలో 20 మండలాలు గాను మొదటి దపా ఏడు మండలాలలోని 122 గ్రామాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా అందులో నాలుగు గ్రామాలు ఏకగ్రీవం కాగా 118 గ్రామాలకు ఎన్నికలు నిర్వహించారు. అందులో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సర్పంచులు 55 మంది కాగా టిఆర్ఎస్ పార్టీ చెందిన సర్పంచులు 28 మంది బిజెపి పార్టీకి సంబంధించిన సర్పంచులు 16 మంది స్వతంత్రులు 17 మంది ఉన్నారు కాదా 116 గ్రామపంచాయతీలో ఫలితాలు వెలువడగా ఇంకా ఆరు గ్రామపంచాయతీ లఫలితాలు వెలువడాల్సి ఉంది.

# జగిత్యాల వార్త

## పార్లమెంటులో బీసీ రిజర్వేషన్‌పై చర్చించాలి

**-మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



పార్లమెంటులో బీసీ రిజర్వేషన్లపై చర్చించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూవిద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించబడేవిధంగా రాహుల్ గాంధీ ఆలోచనలు, సూచనలకు అనుగుణంగా కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం చట్టం కూడ చేసింది అన్నారు గతంలో 50 శాతం రిజర్వేషన్ పరిమితితొలగించి, రిజర్వేషన్లు అమలుకు కృషి చేయాలి అన్నారు.గ్రామ పంచాయతీ లకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులు పొందలేకపోతున్నాం అన్నారు తమిళ నాడులో రిజర్వేషన్స్ అమలు చేస్తున్న విధముగా 42 శాతం రిజర్వేషన్ 9 వ షెడ్యూల్ లో చేర్చాలి అన్నారు అన్నారు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే రాహోల్ గాంధీ ఆలోచనను కాంగ్రెస్ పార్టీ తెరపైకి తీసుకువచ్చింది అన్నారు సామాజికంగా వెనకబాటు తనానికి గురి అవుతున్న బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి అన్నారు.అన్ని రాజకీయ పార్టీలు 42 శాతం రిజర్వేషన్ అమలుకు అనుకూలమని, చెబుతున్న నేపథ్యంలో రిజర్వేషన్లు అచరణలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేయాలి అన్నారు 50 శాతం పరిమితి అధిగమించేందుకు 42 శాతం రిజర్వేషన్ అమలును 9వ షెడ్యూల్ లో చేర్చాలి అన్నారు బలహీన వర్గాల తరపున ఆర్ కృష్ణయ్య చేస్తున్న పోరాటం అభినందనీయం అన్నారు అన్ని రాజకీయ పార్టీలను సమన్వయ పరిచి, లోకసభ, రాజ్యసభలో చర్చించే అంశంగా లేవనెతెల ఆర్ కృష్ణయ్య చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్న అన్నారు బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థల కి పరిమితమైంది. బలహీన వర్గాల జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం అన్ని రాజకీయ పార్టీలపై బాధ్యత ఉన్నది అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ కొత్త మోహన్ గాజుల రాజేందర్ దుర్గయ్య చందా రాధా కిషన్, పుప్పాల అశోక్, చాంద్ పాషా గంగాధర్, నరసయ్య, మైపాల్, రఘువీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## 89 మంది ఎన్నికల సిబ్బందికి షోకాజ్ నోటీసులు

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**


**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

రెండవ సాధారణ ఎన్నికలు మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల విధులు కేటాయించగా 89 మంది ఎన్నికల సిబ్బంది హాజరు కానందున షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామానికి చెందిన ఏ.సుగుణ కు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 1లక్ష 20 వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అందజేశారు వెంట నాయకులు నక్కల రవీందర్ రెడ్డి రౌతు గంగాధర్ తదితరులు ఉన్నారు.



# ఈశ్వర.. రామలింగేశ్వర..

## ఈ ఇద్దరిలో.. మీ కటాక్షం ఎవరికో.. సర్వత్ర ఉత్కంఠ..

## ఇది ఒక వింత.. ఎన్నికల స్టంట్.. ఆలయానికి 50లక్షల 75వేల విరాళం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:


రాజులు పోయారు.. రాజ్యాలు పోయాయి.. ప్రజాస్వామ్యంలో అంతకుమించిన చాణక్య రాజనీతజ్ఞతను తలదన్నేలా నేటి ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థల్లో జరుగుతున్న ఎన్నికలు చరిత్ర పుటలను తిరగవేస్తున్నాయి. ఈ కలియుగంలో లయకారకుడైన సాక్షాత్తు ఆ పరమేశ్వరునికే రాజకీయంగా రంగులు పులుముతున్న సర్పంచ్ ఎన్నిక కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని వెంకట్రావ్ పల్లి గ్రామంలో అధికార కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి పత్తి అనిత, బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి కన్నెబోయిన విజేందర్‌లు సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచి, ఆ గ్రామంలోని శ్రీ భవాని సమేత రామలింగేశ్వరస్వామి (శివాలయం) భవిష్యత్ దీప, దూప, నైవేద్యాల కోసం ఇరువురు అభ్యర్థులు 50లక్షల 75వేల రూపాయలు ఆలయ అభివృద్ధి కమిటీ అకౌంట్‌లో జమ చేసి సాక్షాత్తు ఆ పరమేశ్వరునికే ఓట్ల రాజకీయంలో మా ఇద్దరిలో ఎవరికి మీ కటాక్షం ఇస్తావో.. తేల్చుకో అంటూ పరమేశ్వరునికే రాజకీయ పరీక్ష పెట్టారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. వెంకట్రావ్‌పల్లి గ్రామంలో 1090 మంది ఓటర్లు ఉన్నారు. రెండోవ సారి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన అనంతరం వెంకట్రావ్‌పల్లి గ్రామంలో గ్రామస్తులంత కలిసి గ్రామంలో ఐక్యతగా ఉండి గ్రామ అభివృద్ధి కోసం సహకరించే నాయకుడిని ఎన్నుకోవాలని ఎవరైన ముందుకు వచ్చి నూతనంగా నిర్మించుకున్న శివాలయం అభివృద్ధి కోసం ఆర్థికంగా సహకరించేవారికి ఏకగ్రీవంగా పట్టం కడుతామని గ్రామంలోని పెద్దలు ఆ నోట.. ఈ నోట.. అనడంతో డిసెంబర్ 1వ తేదిన గ్రామంలోని పెద్దలంత సమావేశం జరుపుకుని సర్పంచ్ ఎన్నికపై లోతుగా పరిశీలించిన అనంతరం ఇదే గ్రామానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి భార్య పత్తి అనితను గ్రామస్తులంత ఏకగ్రీవంగా ఎన్నుకుంటే శివాలయం గ్రామ అభివృద్ధి కోసం 25లక్షల 25వేల రూపాయలు ఆలయానికి ఇవ్వడానికి నిర్ణయించడమైనట్లు గ్రామస్తులు తెలిపారు. తదుపరి ఈ నగదు మొత్తాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు భూపతి సదానందం, కమిటీ సభ్యులకు సొమ్ము అందజేయడం జరిగినట్లు తెలిసింది. 5వ తేదిన గ్రామ సర్పంచ్‌గా పత్తి కృష్ణారెడ్డి సతీమణి అనిత ఒక్కరే నామినేషన్ వేయాలని గ్రామస్తులు నిర్ణయించుకున్నారు. మరెవరు నామినేషన్ వెయ్యకుండా ఉంటే అనిత ఏకగ్రీవంగా ఎన్నిక జరిగి తీరేది. ఈ విషయం పత్రికలలో వివిధ రకాల సామాజిక మాద్యమాలలో రావడంతో బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి దృష్టికి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీసుకెళ్లడంతో ఇక్కడ కథ అడ్డం తిరిగింది. ఈ నెల 8వ తేదిన బిఆర్ఎస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి కన్నెబోయిన విజయేందర్ ఇదే గ్రామానికి చెందిన వ్యక్తి గ్రామంలోని శివాలయానికి 25లక్షల 50వేల రూపాయలు ఆలయ అకౌంట్‌లలో జమ చేయడంతో రాజకీయ రంగు గ్రామంలో పరవళ్లు తొక్కుతూ పోయింది. ఇది ఇలా ఉండగా, ఇదే గ్రామం నుండి భారతీయ జనతా పార్టీ (బిజెపి) బలపర్చిన అభ్యర్థి మర్రి రవీందర్ నామినేషన్ దాఖలు వేసారు. రాజకీయంగా మరో అడుగు ముందేసిన ముద్దమల్ల లక్ష్మి అనే మహిళ (ఇండిపెండెంట్) అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడంతో ఈ గ్రామంలో సర్పంచ్ ఎన్నిక రసవత్తరంగా మరిపోయింది. ఈ నెల మూడోవ దశలో 17వ తేదిన బుధవారం ఎన్నికలు జరుగుతున్న తరుణంలో దేవుడి దీప, దూప, నైవేద్యాలకు 50లక్షల 75 వేల రూపాయలు దేవుడికైతే నైవేద్యంగా సమర్పించారు. బాగానే ఉంది. ఎన్నికలు జరుగుతున్న ఈ తరుణంలో అన్ని గ్రామాలలో ఎన్నో కానుకలు, విందు, వినోదాలు ఇచ్చిపుచ్చుకుంటున్న తరుణంలో వెంకట్రావ్‌పల్లిలో ఉన్న ఓటర్ దేవుళ్లకు నైవేద్యం ఏమైన పెట్టేది ఉందా..? లేదా..? అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ముందుగా ఆలయ అభివృద్ధికి 25లక్షల 25వేల రూపాయలు అందజేసిన పత్తి అనిత కృష్ణారెడ్డిలు కత్తెర గుర్తుకు ఓటు వేయండి అంటూ ఓటర్ దేవుళ్లను ప్రాదేయపడుతుండగా.. నేను దేవుని గుడి కోసం 25లక్షల 50వేల రూపాయలను ఇచ్చానని, కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి కంటే 25వేలు ఎక్కువ ఇచ్చానని బిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి కన్నెబోయిన విజేందర్ ఓటర్ దేవుళ్లతో మొరపెట్టుకుంటున్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు డబ్బున్న వాళ్లని, ప్రజలకు సేవ చేసేందుకు డబ్బులేని మమల్ని గెలిపించాలని బిజెపి పార్టీ బలపర్చిన అభ్యర్థి మర్రి రవీందర్ తన బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలంటూ ఓటర్ దేవుళ్లను ప్రాదేయపడుతుండగా, ఇండింపెండెంట్ అభ్యర్థి ముద్దమల్ల లక్ష్మి తన ఫుట్‌బాల్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని తన గ్రామ ఓటర్లను వేడుకుంటుంది. ఇది అంత బాగానే ఉంది.. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ పాలకవర్గం గ్రామ అభివృద్ధి కోసం, ఆలయ అభివృద్ధి కోసం ముందస్తుగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన పత్తి అనిత నుండి తీసుకున్న నగదు ఆలయ ఖాతాలలో జమ చేసారు. ఆ మాటకు కట్టుబడి గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు పత్తి అనితను గెలిపించాలని మొజార్టీ వర్గం గ్రామ ప్రజలు వాదిస్తుండగా.. ప్రజాస్వామ్యబద్ధంగా ఎవరి ఇష్టమున్న వారికి వాళ్లు ఓటేసుకుంటారని, మరికొంత మంది గ్రామంలో వాపోతున్నారు. గ్రామస్తులంత పత్తి అనితను గెలిపిస్తే.. ఆలయానికి వారు ఇచ్చిన పైసలతో పాటు మరో అభ్యర్థి ఇచ్చిన 25 లక్షల 50వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం కానుకగా ఇచ్చినట్లు స్వీకరిస్తామని మరికొంత మంది వాదిస్తున్నారు. ఎన్నికల సమయం దగ్గర పడిని ఈ సమయంలో గ్రామ అభివృద్ధి కోసం లక్షలాది రూపాయలు డిపాజిట్లు చేసిన కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి పత్తి అనిత, బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన కన్నెబోయిన విజేందర్‌లు గ్రామంలో తిరిగి ఎన్నికల ప్రచారంలో ప్రత్యేక్షంగా, పరోక్షంగా డబ్బు ఖర్చు చేసుకుంటున్నారని గ్రామస్తులు పలువురు ప్రభాతవార్తతో ఆవేదన వ్యక్తం చేసారు. ఇద్దరు అభ్యర్థులు సాక్షాత్తు ఈ ఈశ్వరునికి రాజకీయ ఎన్నిక పరీక్ష పెట్టిన ఈ సంఘటన హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజలు, రాజకీయ పార్టీల నేతలు ఉత్కంఠగా తీర్పు కోసం ఎదురుచూస్తున్నారు. ఈ సంఘటన నియోజకవర్గంలోఒక వింత రాజకీయ స్టంట్‌గా మరికొందరు అబివదర్ణిస్తున్నారు. ఎదిఏమైన ఆ గ్రామ రామలింగేశ్వర స్వామి కరుణ కటాక్షం ఈ ఇద్దరిలో ఎవరికి ఉంటుందో.. 17వ తేది మద్యాహ్నం 3గంటల వరకు వేచి చూడాల్సిందే..










హుజూరాబాద్ వార్త

## ఎన్నికల నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

### -- సునీల్ కుమార్

వీణవంక, ప్రభాత వార్త:

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ఖర్చు నియమ, నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు సునీల్ కుమార్ అన్నారు. వీణవంక కేంద్రంలోని లక్ష్మి గణపతి ఫంక్షన్ హాల్ లో అభ్యర్థుల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధానం, ఖర్చు, ఎన్నికల నియమావళి తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీధర్, తహశీల్దార్ అనుపమ రావు, ఎస్ఐ ఆవుల తిరుపతి, అభ్యర్థులు పాల్గొన్నారు.



## ఎన్నికల ఏర్పాట్ల పై డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య తనిఖీ

కమలాపూర్, ప్రభాత వార్త:

తెలంగాణలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ గురువారం జరిగాయి. ఇందులో భాగంగా హన్మకొండ జిల్లా డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య కమలాపూర్ మండలంలోని కానిపర్తి, శంభునిపల్లి, పలు గ్రామాలలో పోలింగ్ ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఓటర్లకు అవసరమైన వైద్య సదుపాయాలు గురించి అడిగి తెలసుకోవడం జరిగింది. కమాశాపూల్ మండలంలో కానిపర్తి, శంభునిపల్లి, దేశరాజుపల్లి వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసి కానిపర్తి పల్లె దవాఖానాలో అవసరమైన వైద్య సిబ్బందిని నియమించినట్లుగా కానిపర్తి వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐవో రవీందర్, టిబి నోడల్ పర్సర్ ప్రభాకర్, ఏఎన్ఎం లావణ్య, ఆశా కార్యకర్తలు రాణి, కోమల, రజిత, కావ్య, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## సమ్మక్క కుటుంబానికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి ప్రగాఢ సానుభూతి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామంలో విషాదం నెలకొంది. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పోలంపల్లి సమ్మక్క కుటుంబ సభ్యులను గురువారం మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి పరామర్శించారు. చెల్పూర్‌లోని మృతురాలి నివాసానికి చేరుకున్న పెద్దిరెడ్డి, సమ్మక్క చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుమారులైన మాజీ సర్పంచ్ పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘం నాయకులు పోలంపల్లి ఆదర్శం రెడ్డితో పాటు కుమార్తెలు చిన్నక్క, విజయలత, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన సందర్భంగా ఆయన తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.



కరీంనగర్ వార్త

## గీసుగొండ మండలంలోని వంచనగిరి ప్రచారంలో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి.

*గీసుగొండ ప్రభాతవార్త.*

తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా గీసుకొండ మండలంలోని శివంచనగిరిశి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి "కొమ్ముల రాజమణి" ప్రభాకర్



అదేవిధంగావార్డు సభ్యులను కూడాఅత్యధిక మెజారిటీతో ఓటర్లు ఎన్నుకోవాలని శాసనసభ్యులు కోరారు. గ్రామాలు అభివృద్ధి చెందాలి అంటే ప్రభుత్వం ఏ పార్టీ అయితే ఉంటుందో అదే పార్టీకి సంబంధించిన సర్పంచిని ఎన్నుకోవాలి . లేనిచో గ్రామ అభివృద్ధి కుంటుపడుతుంది. తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం పరకాల నియోజకవర్గంఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కాబట్టి ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే ముఖ్యమంత్రి కానీ ఎమ్మెల్యే కానీ ఆ గ్రామం పై ప్రత్యేక శ్రద్ధను పెట్టి అభివృద్ధి పథంలో నడిచే విధంగా చూస్తాము. మీ గ్రామానికి కావలసిన అన్ని సదుపాయాలను సమకూరుస్తామన్నారు .కాబట్టి తప్పనిసరిగా కాంగ్రెస్ సర్పంచిని వార్డు మెంబర్లను కూడా గెలిపించుకోవాలి అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల ఇన్చార్జీలు గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు ప్రజలు అధిక మొత్తంలో పాల్గొన్నారు.

## ఉద్యోగం వదిలి ప్రజాసేవకోసం వచ్చా..

**- బ్యాట్ గుర్తుకు ఓటువేసి మెజార్టీతో గెలిపించాలి**

*బచ్చన్నపేట, డిసెంబరు 11 ప్రభాతవార్త :*

అంగన్వాడీ టీచర్ ఉద్యోగంకు రాజీనామా చేసి ప్రజా సేవకై వచ్చానని, ప్రజలు, మహిళలు ఆదరించి బచ్చన్నపేట సర్పంచ్గా గెలిపించాలని



కోరుతూ కర్రె కౌసల్య ఓటర్లను కలిసి ఒక్కతే విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం ఇందిరానగర్ ఇంటింటా ప్రచారంలో ఆమె మాట్లాడుతూ ఊరి సమస్యలు పరిష్కరించాలన్న ఆశయంతో ఈ నిర్ణయం తీసుకున్నానని అన్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్వాహణ, డ్రైనేజీ కాల్వల మరమ్మత్తు, రోడ్లపైకి మురుగు నీరు రాకుండా చర్యలు, వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా కృషి చేస్తామన్నారు. పాలకులు మారుతున్నా బచ్చన్నపేటలో ప్రజలు ఇబ్బందులకు గురికావడం తప్పడం లేదన్నారు. అందుకే ఊరి బాగుకోసం సర్పంచ్గా పోటీ చేస్తున్నామన్నారు. నా ఉద్యోగం పోయినా పర్వాలేదని ముందుకు వచ్చి నీతి నిజాయతీగా ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో ఓట్లు అడుగుతున్నానని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు తనను ఆదరించి... ఆశీర్వదించి సర్పంచ్ గెలిపించాలని కోరారు. ప్రచారంలో యువత, మహిళలు,యువత తనకు మద్దతు ప్రకటించాలని వేడుకున్నారు.

## గ్రామ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా

**- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అర్జుల జ్యోతిమధుసూదన్‌రెడ్డి**

*తరిగొప్పుల, డిసెంబరు 11 ప్రభాతవార్త :*

సర్పంచిగా తనను గెలిపిస్తే గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అర్జుల జ్యోతి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తరిగొప్పుల మండలపరిధిలోని కనీలకుంట్లలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉంగరం గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామ సంక్షేమానికై అహర్నిశలు పాటుపడతానని, విద్య, ఉపాధి తదితర రంగాల అభివృద్ధి, కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో వగలబోయిన యాదగిరి, పందుగ కనకయ్య, చిలివేరు సంపత్, పోచయ్య, శివ కుమార్, సంపత్ నాయక్, మంద చంద్రయ్య, కల్వరాజు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సంక్షేమ అభివృద్ధికై పాటుపడుతా

**- పోతారం సర్పంచ్ అభ్యర్థి సుంకు అంజయ్య**

*తరిగొప్పుల, డిసెంబరు 11 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండల పరిధిలోని పోతారం గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి సుంకు అంజయ్య ప్రచారంలో



దూసుకుపోతున్నారు. గ్రామ ప్రజలకు తమ అభ్యర్థన వ్యక్తం చేస్తూ, ప్రజాసేవ కోసం నిత్యం మీలోకలిసి ఉన్నామని, ఇకపై కూడా గ్రామ ప్రజల సమస్యలను నా సమస్యలు గా భావించి మీకు చేదోడుగా ఉంటానని పేర్కొన్నారు. గ్రామానికి సర్పంచిగా గెలిపించి గ్రామ అభివృద్ధి, ప్రజా సేవే లక్ష్యంగా పనిచేసే అవకాశం ఇవ్వాలని, ఉంగరం గుర్తుకే ఓటు వేసి గెలిపించగలరని కోరారు.

## కాంగ్రెస్ అభ్యర్థి ముమ్మర ప్రచారం

*తరిగొప్పుల, డిసెంబరు 11 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండలంలోని అంకుశాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బైకని రమ బాలరాజు గెలుపుకై వందలాది మంది ప్రజలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి



మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తారని, కత్తెర గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు. గ్రామ ప్రజలు అభివృద్ధి చేసుందుకు తమకు అవకాశం ఇస్తే స్వతహాగా అమ్మానాన్న పౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలే కాకుండా, అధికార ప్రభుత్వ సహకారంతో కూడా నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.

## పేద విద్యార్థినికి పదివేల ఆర్థిక సహాయం అందచేత

తరిగొప్పుల, డిసెంబరు 11 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలపరిధిలోని బొంత గట్టు నాగారం గ్రామానికి చెందిన ఇరుగు కనకయ్య కూతురు మెరీనా నిరుపేద కుటుంబంలో పుట్టి చదువుపై మక్కువతో ఉన్నత ప్రతిభ కనబరిచి ఈ సంవత్సరం అక్టోబర్ నెలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. తన డాక్టర్ కల నెరవేరడానికి డబ్బులు అవసరంకావడటంతో సరస్వతీ పుత్రికకు కరుణించని లక్ష్మీ కటాక్షం అనేశీర్షిక



ప్రచురితమైన కథనంపట్ల చూసి చలించి అదే గ్రామ వాస్తవ్యుడైన సల్ల యాదగిరి, వ్యాపార నిమిత్తం హైదరాబాదులో ఉంటూ ముందుకు వచ్చి పేద విద్యార్థిని కుటుంబానికి గురువారం 10వేల రూపాయల ఆర్థిక సహా యం అందజేశారు. తనలాగే అందరూ అమ్మాయికల నెరవేరడానికి ముం దుకు వచ్చి సాధ్యమైనంత వరకు చేయూత అందించి సహకరించాలని కోరారు.

## జిల్లాలో పూర్తయిన మొదటి విడత ఎన్నికల ప్రక్రియ

**- 87.33శాతం పోలింగ్ నమోదు**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా పూర్తిచేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. గురువారం జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూర్, రఘునాథపల్లి, జాఫర్గఢ్, లింగాలఘణపురం మండలంలో జరిగిన మొదటి విడుత ఎన్నికల సందర్భంగా 87.33శాతం పోలింగ్ నమోదు అయ్యిందన్నారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.మొదటి విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ, కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది, పోలింగ్ అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తే అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈనెల 14, 17తేదీలలో జరగనున్న 2వ, 3వ విడతల ఎన్నికలను కూడా అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

## పోస్టల్ బ్యాలెట్‌లో మార్పులు రావాలి..

**- టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు**

*జనగామ టౌన్, డిసెంబరు 11 ప్రభాతవార్త :*

ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వినియోగించుకోవడం అందరి భాధ్యతే అయినా రహస్యంగా వేయాల్సిన ఓట్ పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఇబ్బందిగా ఉందని, వీటిలో మార్పులు చేయాలని టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్రనాయకత్వం ఎన్నికల సంఘానికి ప్రాతినిధ్యం చేసినా మార్పులు రాలేదని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.చంద్రశేఖర్‌రావు ఒక ప్రకటనద్వారా తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాన అవరోధం పోస్టల్ బ్యాలెట్‌లో పెన్ ద్వారా రైట్ గుర్తు వేయడం అనేది దీని స్థానంలో సాధారణంగా ఇచ్చే స్వస్తిక్ మార్క్ ఇస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. అదే విధంగా పోస్టల్ బ్యాలెట్‌లను అన్ని ఓట్లలో కలిపి లెక్కిస్తే గోప్యత ఉంటుందన్నారు. కానీ ఇప్పుడు పోస్టల్ బ్యాలెట్ ముందు లెక్కించడం వల్ల ఎవరు ఎవరికి వేశారో తెలిసిపోయి ఇబ్బందులు వస్తున్నాయని, ఈసందర్భంగఆ ఓటు వేయడానికి ఉపాధ్యాయులు ఆసక్తి చూపించడం లేదన్నారు. ఓటు వేయడానికి స్వస్తిక్ మార్క్ ఉపయోగించడం, పోస్టల్ బ్యాలెట్‌ను అన్ని ఓట్లతో కలిపి లెక్కిస్తే గోప్యత ఉంటుందని, ఈ రెండు మార్పులు చేయడం ద్వారా ఎన్నికల విధులలో ఉన్న ఉపాధ్యాయులు ఓటు వేయగలుగుతారని లేదంటే ఓటువేసి ఇబ్బందులు ఎదుర్కొనే కన్నా వేయకపోవడమే నయం అనే భావనలో ఉపాధ్యాయులు వున్నారని సూచించారు.

## గ్రామాభివృద్ధి.. ప్రజాప్రభుత్వంతోనే సాధ్యం

**-చిన్నరామన్‌చర్ల సర్పంచ్ అభ్యర్థిగా ప్రచారంలో దూసుకెళ్తున్న కావ్యశ్రీరెడ్డి**

*బచ్చన్నపేట, డిసెంబరు 11 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలంలోని చిన్నరామన్ చర్ల గ్రామంలో గ్రామపంచాయతీకి జరుతున్న సర్పంచ్ ఎన్నికల్లో పోటీచేస్తున్న కావ్య శ్రీరెడ్డి తన బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఇంటింటా ఓటర్లను కలుస్తూ ప్రచారంలో దూసుకపోతున్నారు. బ్యాట్ గుర్తు కరపత్రాలను చేతిలో పట్టుకొని ఇంటింటికి వెళ్లి తనకు ఓట్లువేసి గెలిపించడం ద్వారా ప్రజా ప్రభుత్వం అధికార కాంగ్రెస్ పార్టీ సహకారంతో గ్రామ సమస్యలను పరిష్కరించడం, ప్రజలకు అందుబాటులో ఉండి ఎల్లవేళలా సేవ చేస్తానని భరోసా కల్పిస్తూ పిన్నింటి కావ్య శ్రీరెడ్డి ముమ్మరంగా ప్రచారం సాగించారు. గ్రామంలోని వృద్ధులు మహిళలు, యువకులను, కలుస్తూ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజలను ఆకట్టుకుంటూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు.

# ఓసిపి 3లో 2 కొత్త మోటార్ గ్రేడర్లను ప్రారంభించిన జిఎం

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్‌లో 2 కొత్త మోటార్ గ్రేడర్లను జిఎం బి.వెంకటయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మట్లాడుతూ ఓసిపి 3లో ఉత్పాదకతను పెంచేందుకు ఆధునిక యంత్రాలను సమీకరించడం జరుగుతుందని, ఈ రెండు మోటార్ గ్రేడర్లు ప్రాజెక్టు ప్రగతిని వేగవంతం చేయడంతో పాటు రోడ్ల నిర్మాణం, సైట్ లెవెలింగ్, మైన్ ఆపరేషన్స్‌లో నాణ్యతను మరింత మెరుగుపరుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ రీజియన్ క్వాలిటీ జిఎం సుజాయ్ మజుందర్, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ఓటుజిఎం రాముడు, ఎస్ఓ సంతోష్, ఓసిపి 3 ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజ!!న, మేనేజర్ భరత్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, బేస్ వర్క్‌షాప్ హెచ్ఓడి రాజశేఖర్, ఇంజనీర్లు డి.శ్రీనివాస్, శివ కోటయ్య, జనార్దన్, వెల్ఫేర్ ఆఫీసర్ అజీజ్, డోజర్ సెక్షన్ ఫోర్ మాన్స్ అక్రమ్, రాజకుమార్, ఫిట్ సెక్రటరీలు మహేందర్, కుమారస్వామి తదితరులున్నారు.

## ఘనంగా 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఆర్జీ1 ఏరియా జిడికె 11 ఇంక్లైన్‌లో సింగరేణి స్థాయి ఎఐటియుఎస్ ఆధ్వర్యంలో 56వ వార్షిక రక్షణ పక్షోత్స వాలు ఘనంగా నిర్వహించబడ్డాయి .సాయి బాబు జియం (సేఫ్టీ) కార్పొరేట్, తనిఖీ కన్వీనర్ సాయిదులు జియం ఎన్విరాన్మెంట్ కార్పొరేట్, ఆర్జీ1 జియం లిత్ కుమార్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య ఆధ్వర్యంలో వేడుకలో రక్షణ జెండాను ఆవిష్కరించారు.ఉద్యోగులు రక్షణ ప్రతిజ్ఞ చేయడంతో భద్రతా కార్యక్రమాలకు శుభారంభం చేశారు. పక్షోత్స వాలు ప్రతి సంవత్సరం మనందరికీ రక్షణ అవగాహన నింపే సమీక్షగా తప్పనిసరిగా గుర్తుంచుకోవాల్సిన ఉదయంగా నిలవాలని, ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు భద్రతపట్ల గట్టి పట్టుదలతో



ముందుకు సాగాలని ఉత్సాహపరిచారు.రక్షణలో మెరుగైన ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రోత్సాహార్థం బహుమతులు అందజేయడం జరిగింది. ఆ తర్వాత సేఫ్టీ కమిటీ సభ్యులతో రక్షణ నిబంధనలను మార్చుకునే విధానాలపై సవివర చర్చ జరిపి, గనిలో భద్రతా చర్యల్లో మరింత కట్టుదిట్టం అవసరమైందని అభిప్రాయపడ్డారు.తదుపరి కార్యక్రమంలో రక్షణ కమిటీ సభ్యులు జిడికె 11 ఇంక్లైన్ అండర్ గ్రౌండ్ 1 సీం.. ప్రదేశాలపై భద్రతా పనులు పరిశీలించి, కార్మికులను రక్షణ అంశాలపై అడిగి వారి అవగాహన స్థాయిని కూడా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జియం సేఫ్టీ ఆర్జీ రీజియన్ మధు సుదన్, యస్ ఓటు జియం చంద్రశేఖర్, ఏజెంట్ చిలుక శ్రీనివాస్, కమిటీ సభ్యులు పి. శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, బి దేశాయ్, మహేందర్, షైక్ కమ్ముద్దిన్, సునీల్ కుమార్, ఆదినారాయణ, వెంకట స్వామి, గని మేనేజర్ మల్లేశం, గ్రూప్ ఇంజనీర్ రాందాస్, ఫిట్ సెక్రటరి నాయిని శంకర్, యూనియన్ నాయకులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సన్మాన సమావేశం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామగుండం ఏరియా1 కార్యాలయంలో గురువారం ఎజియం ఎక్స్ ప్లోరేషన్ విభాగం శివనారాయణ బదిలీపై కార్పొరేట్ ఎక్స్ ప్లోరేషన్ విభాగానికి వెళ్లుతున్న సందర్భంగా ప్రత్యేక సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జీఎమ్ డి. లలిత్ కుమార్ అధ్యక్షత వహించారు. అధ్యక్షుడు లలిత్ కుమార్ మాట్లాడుతూ, శివనారాయణ గారికి అనేక ప్రాంతాల్లో పని చేసిన విస్తృత అనుభవం ఉందని, అన్వేషణ రంగంలో లోతైన పరిజ్ఞానం కలిగి ఉన్నారు అని చెప్పుకొచ్చారు. కంపెనీ డైవర్సిఫికేషన్, కొత్త బ్లాకుల అభివృద్ధి, భవిష్యత్ ప్రాజెక్టుల నిర్ణయంలో వీరి పాత్ర అమూల్యంగా ఉందని ఎత్తిచేసి చెప్పారు. రామగుండం ఏరియా1 లో అన్ని విభాగాల సమన్వయ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగు తున్నాయని కూడా వ్యాఖ్యానించారు.అంతేకాక, కొత్తగా జాయిన్ అయిన నారాయణ మూర్తి డిజియం ఇ అండ్ యం, అలాగే శాఖాధిపతిగా బాధ్యతలు స్వీకరించబోతున్న జియో ఎక్స్ ప్లోరేషన్ విభాగండిజియం టి. రమేష్ కి కూడా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం చంద్రశేఖర్, అధికారులు ఆంజనేయులు, రమేష్, జితేందర్ సింగ్, వరప్రసాద్, ధనలక్ష్మి భాయి, సాంబశివరావు, వీరారెడ్డి, వేణు, శ్రావణ్ కుమార్, హన్మంతరావు, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రెండు షిఫ్టుల విధానం

### అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ

గోదావరిఖని ,ప్రభాతవార్త:

నూతనంగా ప్రవేశపెట్టిన రెండు పూటల సానిటేషన్ విధానాన్ని సద్వినియోగం చేసుకొని నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగ్గా చేపట్టాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం పారిశుద్ధ్య విభాగం సూపర్ వైజరీ సిబ్బంది , వార్డు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అదనంగా ప్రవేశపెట్టిన మధ్యాహ్నం షిఫ్ట్ లో పారిశుద్ధ్య సిబ్బందితో టీమ్ వర్క్ చేయించాలని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది హాజరు, పని తీరు వార్డు అధికారులు పర్యవేక్షి ంచాలని అన్నారు. సిబ్బంది తమకు కేటాయించిన డివిజన్ లోనే పని చేయాలని అన్నారు. ప్రతి స్వచ్ఛ ఆటో తప్పనిసరిగా డి ఆర్ సి , కంపోస్ట్ యార్డ్ కు వెళ్లాలని అన్నారు. అన్ని వాహనాలు రన్నింగ్ కండిషన్ లో ఉండేలా చూసుకోవాలని అన్నారు. సేకరించిన చెత్త బరువు తూచి రికార్డుల్లో నమోదు చేసేందుకు మరో రెండు వేయింగ్ యంత్రాలను తెప్పించాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఎస్ ఇ గురువీర , ఇ ఇ రామన్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , సెక్రెటరి ఉమా మహేశ్వర్ రావు , ఆర్ ఓ ఆంజనేయులు , డి ఇ శాంతి స్వరూప్ , ఎ ఇ జమీల్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగ భూషణం , సంపత్ , సీనియర్ అసిస్టెంట్ శ్రీపాల్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి ముమ్మర ప్రచారం

*తరిగొప్పుల, డిసెంబరు 11 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండలంలోని అంకుశాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బైకని రమ బాలరాజు గెలుపుకై వందలాది మంది ప్రజలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, కత్తెర గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు.

# పెద్దపల్లి వార్త

## ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తా

- గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా
- తెలుకుంట గ్రామ సర్పంచ్ అభ్యర్థి నాంపెల్లి సంపత్ కుమార్

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తెలుకుంట గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని సర్పంచిగా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని బ్యాట్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని తెలుకుంట గ్రామ సర్పంచ్ అభ్యర్థి నాంపెల్లి సంపత్‌కుమార్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా నాంపెల్లి సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రజాసేవ చేస్తూ ప్రజల మనిషిగా పనిచే స్తున్నాని గ్రామంలో సమస్యలు పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తూ గ్రామస్తుల సలహా సహకారంతో ముందుకు సాగుతానని,గ్రామ అభివృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమాలో ముందుంటానన్నారు. గ్రామపంచాయతీ నిధులను సక్రమంగా వినియోగిస్తూ ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు ప్రయోజనాలు చేకూరేలా చూస్తానన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభి వృద్ధి చేసి ముందంజలో ఉంచుతూ,గ్రామం రహదారులు,శుద్ధి చేసిన తాగు నీటి సరఫరా,విద్యుత్ దీపాలు,డ్రైనేజీ సమస్యలు లేకుండా చూస్తాన న్నారు.యువతకు ఉపాధి అవకాశాలు క్రీడా మౌలిక వసతులు పాఠశాల అంగన్వాడీల అభివృద్ధి మహిళా శ్రేయస్సు కోసం ప్రత్యేక చర్యలు చేపడుతూ గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుంటా నన్నారు. గ్రామంలో మహిళలు,పురుషుల ఆశీస్సులు, యువత సహకారాన్ని అందించి గెలిపించాలని తెలుకుంట గ్రామాన్ని అన్ని రంగాల లో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.

## రాజీ మార్గమే రాజా మార్గం

-ఈ నెల 21న జాతీయ లోక్ అదాలత్

-జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాజీ మార్గమే రాజా మార్గమని, లోక్ అదాలత్‌లో కక్షి దారులు తమ తమ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత తెలిపారు. పెద్దపల్లిలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 21న జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని అన్ని కోర్టులలో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎవరైనా ఫిర్యాదు దారుడు కోర్టుకు రాలేని పక్షంలో వాట్సప్ ద్వారా గానీ ఆన్‌లైన్ ద్వారా గాని వారి కేసులను రాజీ చేసుకోవచ్చని చెప్పారు. అలాగే మోటార్ వెహికల్ చట్టం కేసులు రాజీ మార్గంగా పరిష్కరించుకుంటే ఒక నెల లోపల పరిహారాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ లోకా అదాలత్ వల్ల సమయ భావం, డబ్బులు కూడా ఆదా అవుతాయని చెప్పారు. అనంతరం జాతీయ లోక్ అదాలత్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ వి.భవానీ, జిల్లా అదనపు న్యాయమూర్తి స్వప్నరాణి, జూనియర్ సివిల్ జడ్జి ఎం.మంజుల ఉన్నారు.

# ఎన్నికలలో అత్యుత్సాహంగా పోలీసుల పనితీరు

**విలేకరుల ఫోన్ దౌర్జన్యంగా లాక్కున్న పోలీసులు**

**విలేకరులు అయితే ఏందని పోలింగ్ కేంద్రాల వద్దకు రానివ్వని పోలీసులు**

**కొలిమికుంట పోలింగ్ కేంద్రం వద్ద వికలాంగులకు సౌకర్యాలు లేక ఇబ్బందులు**

**పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించని అధికారులు**



**చొప్పదండి, ప్రభాతవార్త,** మండలంలో గురువారం నిర్వహించిన సర్పంచ్ ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు అత్యుత్సాహ ప్రదర్శన కనబరచారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు సహకరించకుండా బెదిరింపులు చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల వద్దకు విలేకరులు పోలింగ్ సరళి సమాచారం తెలుసుకుందామని వెళితే కేంద్రాల వద్దకు విలేకరులు అసలే రావద్దని బెదిరించి పంపించారు. కొలిమికుంట పోలింగ్ కేంద్రం వద్దకు విలేకరు వెళ్లి ఎన్నికల సరళి ఫోటోలు తీసుకుందామని కేంద్రం ముందుకు వెళ్లగా అక్కడ ఉన్న పోలీస్ సిబ్బంది బెదిరించి వాగ్దానికి దిగారు. విలేకరి తనకున్న ఐడి కార్డు చూపించిన విలేకరులు ఇక్కడికి వచ్చే అవసరం లేదని ఫోటోలు తీయవద్దని బెదిరించారు. అక్కడున్న ఓటర్లు వికలాంగులు పోలింగ్ కేంద్రాల వద్ద తగిన సౌకర్యాలు లేవని సమాచారంతో వెళ్లిన రిపోర్టర్ పై పోలీసులు దౌర్జన్యం చేస్తూ ఫోను లాక్కున్నారు. అక్కడున్న గ్రామస్తులు చెప్పిన వినకుండా ఏమి చేస్తారో చేసుకోండి అని బెదిరించారు. మండల రిపోర్టర్లు అందరు పోలింగ్ కేంద్రం వద్ద కు వెళ్లి స్థానిక ఎస్ఐ నరేష్ రెడ్డి సమాచారం అందించాగ పోలింగ్ కేంద్రకు వచ్చి అక్కడున్న పోలీస్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి విలేకరి ఫోన్ ఇప్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు ప్రజలు, ఓటర్లను పోలీసు సిబ్బంది ఇబ్బందులకు గురి చేశారని చర్చించు కుంటున్నారు. విలేఖరి ఫోన్ లాక్కున్న పోలీస్ పై ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మండల విలేకరులు డిమాండ్ చేశారు.

# ఉత్కంఠ భరితంగా పోలింగ్

**మండలంలో 83.66 పోలింగ్**

**ఉపసర్పంచ్ గెలుపు కోసంకిడ్నాప్‌లో డ్రామా**

**చెదరగొట్టిన పోలీస్ బలగాలు**

**ప్రశాంతంగా కౌంటింగ్**

**ఘనంగా సంబరాలు**














**చొప్పదండి ప్రభాతవార్త,** స్థానిక సంస్థల ఎన్నికల లో భాగంగా సర్పంచి ఎన్నికలను మొదటి విడతగా నిర్వహించడంతో చొప్పదండి మండలంలోని 15 గ్రామపంచాయతీ పరిధిలో ఎన్నికలను నిర్వహించారు సర్పంచ్ వార్డు సభ్యులకు ఎన్నికలను నిర్వహించగా ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి ఈ మేరకు మండలంలోని ఆర్నకొండ గ్రామంలో 3717 ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు భూపాలపట్నం లో 1776 చాకుంటలో 1828 చిట్యాల పల్లి లో 815 గుమ్లాపూర్ లో 1961 కాట్నాపల్లిలో 1984 కొలిమికుంటలో 1288 కోనేరుపల్లిలో 309 మంగళపల్లిలో 64 పెద్ద కుర్మపల్లిలో 267 రాగం పేటలో 2558 రేవల్లిలో 854 రుక్మాపూర్ లో 1993 సాంబయ్య పల్లి లో 540 వెదురుగట్టలో 2620 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు మండలంలో మొత్తం 27,617 ఓటర్లు ఉండగా 23 వేల ఒక వంద 54 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు మండలంలో 83.66 శాతం పోలయినాయి ఇదిలా ఉండగా ఉపసర్పంచి పదవిని దక్కించుకోవాలని కౌంటింగ్ కి ముందే కొందరు అభ్యర్థుల యొక్క అనుచరులు స్వభావంతో కొందరిని కిడ్నాప్ చేయాలని ప్రయత్నాలు చేశారు ఈ నేపథ్యంలో పోలీసులు తొందరగా చేరుకొని పోలింగ్ బూత్ల వద్ద ఉన్న జనాలను చెల్లాచెదురు చేయడంతో వారు ఎక్కడికి అక్కడ పారిపోయారు ఉపసర్పంచ్ పదవిని దక్కించుకునేందుకు కొంతమంది భరోసారాలు కుదుర్చుకున్నారు మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది మండల పరిధిలోని గ్రామాలలో కోనేరుపల్లి గ్రామంలో 89.05 అత్యధికంగా పోలింగ్ జరిగింది ఈ మేరకు సర్పంచ్ అభ్యర్థులను ఎన్నికల అధికారి ప్రకటించారు కోనేరుపల్లి సర్పంచ్ గా కాసు వేణుగోపాల రాజు చిట్యాల పల్లి సర్పంచిగా బద్దెనపల్లి లక్ష్మి సాంబయ్య పల్లి సర్పంచిగా మాచర్ల రమాదేవి రేవల్లి సర్పంచిగా బంధారపు అజయ్ కుమార్ గౌడ్ మంగళపల్లి సర్పంచిగా పెద్దల్లి శారద గుమ్లాపూర్ సర్పంచ్ గా లింగాల ఆనంద్ కొలిమి కుంట సర్పంచిగా చుక్కల తిరుపతి చాకుంట సర్పంచిగా పురం మాధవి రాజేశం రుక్మాపూర్ సర్పంచిగా కర్ర ప్రేమలత శ్రీనివాస్ భూపాలపట్నం సర్పంచ్ గా మడిపల్లి సంజీవ్ కుమార్ రాగం పేట సర్పంచ్ గా మామిడి రాజేశం వెదురుగట్ట సర్పంచ్ గా పెంచాలా శ్రీనివాస్ కాట్నపల్లి సర్పంచిగా గన్ను శ్రీనివాస్ రెడ్డి విజయం సాధించారు గెలిచిన అభ్యర్థులు ఘనంగా సంబరాలను నిర్వహించు కున్నారు ఓటు వేసిన ఓటర్లకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు అభివృద్ధికి వారధిగా ఉండి గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తామని నూతనంగా విజయం సాధించిన సర్పంచులు తెలిపారు ఇదిలా ఉండగా ఆర్నకొండ ఓట్ల లెక్కింపు కొనసాగి కొనసాగిస్తున్నారు

# పోలీంగ్ జరుగుతున్న వెబ్‌కాస్టింగ్ కంట్రోల్ రూమ్ పరిశీలన

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో**

జిల్లాలో జరుగుతున్న మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుండి పోలింగ్ జరుగుతున్న విధానాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గణపురం మండలంలో 8, రేగొండలో 12, కొత్తపల్లి గోరి మండలంలో 10, మొగుళ్లపల్లి మండలంలో 8 పోలింగ్ కేంద్రాలను క్రిటికల్ మరియు సెన్సిటివ్ కేంద్రాలుగా గుర్తించి, వాటిని జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం నేరుగా వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ నాలుగు మండలాల్లో మొత్తం 36 మంది సూక్ష్మ పరిశీలకులను (మైక్రో అబ్జర్వర్లు) నియమించి, పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ శ్రీలత, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి వార్త

# కొండగట్టులో అగ్ని ప్రమాద బాధితులకు చేయూత

**మల్యాల, ప్రభాతవార్త**



కొండగట్టు లో జరిగిన అగ్ని ప్రమాదంలో నిర్వాసితులైన బాధితులకు జగిత్యాల లేడీస్ ఎంపోరియం సంఘం సభ్యులు, అనుబంధ హోల్ సేల్ వ్యాపారస్తులు చేయూత అందజేశారు, ఈ మేరకు లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ సంఘం అద్యక్షులు దీటి అజయ్య ఆద్వర్యంలో సర్వం కోల్పోయిన 8 కుటుంబాలతో పాటు మరో 15 కుటుంబాలకు కూడా లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ జగిత్యాల తరఫున నిత్యవసర వస్తువులు అందజేశారు. దాదాపు 8 కుటుంబాలకు దుప్పట్లు, రగ్గులు, బెడ్ షీట్ లు కూడా అందించారు అంతేకాకుండా, జగిత్యాల లేడీస్ ఎంపోరియం సంఘం ద్వారా భారత్ క్లాత్ సారి సెంటర్, కటుకం అమర్నాథ్ కుటుంబాలకు 23 చీరేలు అందజేసారు. ఈ కార్యక్రమంలో లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ సంఘం అద్యక్షులు దీటి అజయ్య, గౌరవ అద్యక్షులు కొత్తపెల్లి నాగభూషణం, ములస్తం మల్లికార్జున్, కోట శ్రీనివాస్, మరియు ప్రదాన కార్యదర్శి ఊటూరి శ్రీదర్, కోశాధికారి నీలి వేణుమాధవ్, సహాయ కార్యదర్శి అజీజ్ నూరి, ఉపాద్యక్షులు కైలాష్ పతి, ప్రకాష్, కొక్కుల రమేష్, కాంధేశ్ శ్రీనివాస్, శ్రీనివాస్ ,దీటి లక్ష్మణ్, అశోక్, నాంపెల్లి మల్లన్న మార్వాడి గణేష్ పాల్గొన్నారు

# ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా కొనసాగిన తొలి దశ పోలింగ్ ప్రక్రియ

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ**



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గణపురం మండలంలోని జెడ్పీ ప్రాథమికోన్నత పాఠశాల గాంధీనగర్‌లోని సిఎస్ఐ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఉదయం 10 గంటలకు నమోదైన పోలింగ్ శాతం, కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా, పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతున్నదా అనే అంశాలను సమగ్రంగా పరిశీలించి పోలింగ్ స్టేషన్ సందర్శన రిజిస్టరులో సంతకాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలోని మొదటి విడత జరుగుతున్న గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి, మొగుళ్లపల్లి మండలాల్లో గ్రామ పంచాయతి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రజలు ఉదయం నుండి మంచి ఓటు హక్కు వినియోగానికి వస్తున్నారని, ఇంకా ఓటు వేయని అర్హులందరూ మధ్యాహ్నం 1 గంటకు ముందుగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా, మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవు తుందని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ అర్బన్, రూరల్ మండలాలలో అధికార పార్టీ హవా

సర్పంచ్ లుగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు

స్థానిక సంస్థల ఎన్నికలలో చతికిల బడిన

బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు

ఉనికి చాటుకున్న బిజెపి బలపరిచిన అభ్యర్థులు

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా వేములవాడ అర్బన్, రూరల్ మండలల లోని పలు గ్రామాలలో ఎన్నికలు హోరా హోరీగా సాగాయి. ప్రధాన పార్టీలు బలపరిచిన అభ్యర్థులు భారీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ఎన్నికలలో అధికార పార్టీ హవా కొనసాగింది. రూరల్ మండలంలోని గ్రామాలలో ఉదయం ఏడు గంటల నుండి పోలింగ్ ప్రారంభం కాగా ఓటర్లు క్యూలైన్లలో బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొన్ని గ్రామాలలో ఒంటిగంట లోపు ఓటర్లు క్యూలైన్లలో ఉండడంతో వారికి అధికారులు ఓటు వేసే అవకాశాన్ని కల్పించారు. పోలింగ్ ముగిశాక రెండు గంటలకు గ్రామాలలో ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగా మొదటగా వార్డు సభ్యుల ఫలితాలు వెలుపరిచారు. అనంతరం గ్రామాల సర్పంచ్ అభ్యర్థుల ఓట్లను లెక్కించగా పలు గ్రామాలలో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సర్పంచ్లుగా విజయం సాధించారు. రూరల్ మండలం లోని నాగయ్య పల్లి గ్రామ సర్పంచ్ గా అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతపంటి మల్లేశం విజయం సాధించగా మర్రిపల్లి గ్రామ సర్పంచిగా టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఇల్లందుల లాస్య ప్రణీత్ గెలుపొందారు జయవరం సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ప్రసాద్ మల్లారం సర్పంచ్ గా సంగెం అర్పిత వీరారెడ్డి, హనుమాజీపేట సర్పంచ్ గా జంకె మధు, లింగంపల్లి సర్పంచ్ గా సామ తిరుపతిరెడ్డి బొల్లారం సర్పంచ్ గా సండే సారి సౌజన్య ఎదురుగట్ల సర్పంచ్ గా కడారి



సంధ్య తిరుపతి విజయం సాధించారు. అచ్చన్న పల్లి సర్పంచ్ గా నమిలకొండ శంకర్ బాలరాజు పల్లి సర్పంచ్ గా నేదూరి ప్రేమలత, వెంకటం పల్లి సర్పంచ్ గా ఆవునూరి లక్ష్మి, నమిలి గుండు పల్లి సర్పంచ్ గా వేముల సతీష్ రెడ్డి ,వట్టెంలా సర్పంచ్ గా రంగు వెంకటేష్ గౌడ్, తూర్కసి పల్లి సర్పంచ్ గా షాదుల్లా ఫాజల్ నగర్ సర్పంచ్ గా గడ్డం లికిత శేఖర్, నూకల మర్రి సర్పంచ్ గా జుట్టు నరేష్, చెక్కపల్లి సర్పంచ్ గా అడ్డిక లక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, వేములవాడ అర్బన్ మండలంలో రుద్రవరం సర్పంచ్ గా ఊరడి రాజిరెడ్డి, కొడుముంజ సర్పంచ్ గా కదిరే రాజ్ కుమార్, శాభాష్ పల్లి సర్పంచ్ గా అన్న బోయిన తిరుపతి యాదవ్, అనుపురం సర్పంచ్ గా షేర్ల రాజేశ్వరి మల్లేశం, ఆరేపల్లి సర్పంచ్ గా ఇటిక్యాల రాజు, గుర్రం వాణి పల్లి సర్పంచ్ గా గాలి స్వాతి, సంకేపల్లి సర్పంచ్ గా రెడ్డ వేణి పరుశరామ్, చంద్రగిరి సర్పంచ్ గా ముత్త మహేష్, మారుపాక సర్పంచ్ గా దొబ్బల మల్లేశం, చీర్లవంచ సర్పంచ్ గా కొలుగూరు కిరణ్మయి మధు గెలుపొందారు. అలాగే వార్డు సభ్యులు గా గెలుపొందిన వారిలో ఉప సర్పంచ్ లుగా ఎన్నుకునేందుకు అభ్యర్థులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

వేములవాడ వార్త

## రుద్రంగిలో ప్రశాంతంగా ముగిసిన పంచాయితీ ఎన్నికలు

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రభుత్వ విప్ దంపతులు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో గురువారం పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం నుండే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. తన స్వంత గ్రామంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ సరళిని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పరిశీలించారు. ఎలాంటి అవాంఛ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. పెట్రోలింగ్ వాహనాలు, ప్రత్యేక పోలీసు బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచారని ఎస్పీ తెలిపారు. కాగా 6140 ఓట్లు పోలైనాయని 71.13 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.

## ఉత్కారంగా నడిచిన పంచాయతీ ఎన్నికలు

త్రిముఖ పోటీలో కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయం



**రుద్రంగి ప్రభాతవార్త :** రుద్రంగి మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన పోలింగ్ ఎటువంటి సంఘటనలు జరుగకుండ ప్రశాంతంగా ముగిసింది. కట్టుదిట్టమైన భద్రత బలగాల మధ్య ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రుద్రంగి మండలంలో 11098 మంది ఓటర్లుండగా 7987మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలో మొత్తం 71.98 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మండల కేంద్రంలో మొత్తం 8639ఓటర్లుండగా 16 బూత్లలో 8145 మంది, మానాల గ్రామంలో మొత్తం 1830 ఓటర్లుండగా 14 బూత్లలో 3 బూత్లు ఎకగ్రీవం కాగా 11 బూత్లలో1343 మంది, దేగావత్ తండాలో మొత్తం 633 ఓటర్లుండగా 6 బూత్లలో ఒక బూత్ ఎకగ్రీవం కాగా 5 బూత్లలో 491 మంది ఓటు హక్కువినియోగించుకున్నారు. తన స్వంత గ్రామమైనా రుద్రంగిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బలపరిచిన అభ్యర్థి గండి నారాయణ 700 ఓట్లకు పైగా మెజార్టీ సాధించి ఘన విజయం పొందాడు. రెండవ స్థానంలో రెబల్ అభ్యర్థి మంచే రాజేశం, బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గంగం స్వరూప మహేష్ మూడవ స్థానంలో వున్నారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. జిల్లా ఎస్పీ మహేష్ బి గితే రుద్రంగి, మానాల, దేగావత్తండాలలోని పోలింగ్ బూత్లను పరిశీలించారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మండల కేంద్రంలోని పోలింగ్బూత్లోని కౌంటింగ్ను పరిశీలించి ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. ఎంసీసీ పాటిస్తూ వార్డు సభ్యులు, సర్పంచ్ ఫలితాలు ప్రకటించి పరోక్ష పద్ధతిలోఉపసర్పంచ్ ఎన్నికలు ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, సీఐ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్, ఎస్ఐ శ్రీనివాస్, ఎఓ ప్రియదర్శిని,ఎంపీఓ రాజేశ్వర్ తో పాటు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి మండలంలో ప్రశాంతంగా పోలింగ్

76,53శాతం పోలింగ్

చందుర్తి ప్రభాతవార్త:





చందుర్తి మండలం లో స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది, మండలంలో 19 గ్రామాల్లో 174 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి పోలింగ్ నిర్వహించారు. మండలంలో 28 వేల 94 ఓటర్లు ఉండగా 21,500 మంది ఓటు హక్కును వినియోగిం చుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు, మండలంలో 76, 53 పోలింగ్ అయినట్లు అధికారులు తెలిపారు, పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సీఐలు వెంకటేశ్వర్లు, మొగిలి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ ప్రక్రియను నిర్వహించారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి లెక్కింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండలంలో సమస్య ఆత్మక గ్రామాలైన లింగంపేట, నర్సింగాపూర్,మూడపల్లి తదితర గ్రామాల్లో పోలీసులు అదనపు బందోబస్తు ఏర్పాటు చేశారు, మండలంలో పోలింగ్ సరళిని, బందోబస్తు ని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి,గితే పరిశీలించారు.

## చందుర్తి మండలంలో ఎన్నికైన సర్పంచులు వీరే

చందుర్తి ప్రభాతవార్త చందుర్తి మండలంలో గురువారం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో .చందుర్తి సర్పంచ్ గా పులి సత్తయ్య (కాంగ్రెస్), మర్రిగడ్డ సర్పంచ్ గా దూది మనీషా కాంగ్రెస్,కొత్తపేట సర్పంచ్ గా ఊరడి నరేష్ బీజేపీ, .దేవుని తండా సర్పంచ్ గా భూక్యా మోహన్టిఆర్ఎస్,ఎన్గల్ సర్పంచ్ గా ఆసినిపర్తి శోభారాణి టిఆర్ఎస్,జోగాపూర్ సర్పంచ్ గా షహనాజ్ సమీర్ (బిఆర్ఎస్),కట్టలింగంపేట సర్పంచిగా అవారీ రమేష్ కాంగ్రెస్,అనంతపల్లె సర్పంచ్ గా చిలుక బాబు స్వతంత్ర,అసిరెడ్డి పల్లె సర్పంచ్ గా బొజ్జ మల్లేశం( కాంగ్రెస్), రామారావు పల్లి పల్లె సర్పంచిగా వాణి గంగ స్వామి బిజెపి,లింగంపేట సర్పంచుగా కొక్కుల నరేష్ బిఆర్ ఎస్, రామన్నపేట సర్పంచ్ గా పోతరాజు భారతి నగేష్ బిఆర్ఎస్,కిష్టంపేట సర్పంచిగా మోకనపల్లి దేవరాజు కాంగ్రెస్, తిమ్మాపూర్ సర్పంచ్గా కాపిల్ల శంకర్ (బిఆ ర్ఎస్) మూ డపల్లి స ర్పంచుగా చిలక మల్లీ శ్వరి అంజిబాబు బిఆర్ఎస్,నర్సింగాపూర్ సర్పంచిగా మరాటి మల్లిక్ బండపల్లి సర్పంచ్ గా







కటకం మల్లే శంకాంగ్రెస్,ననుగుల సర్పంచ్గా బోడిగేలా వణ్య కాంగ్రెస్ ,వంల్యాల సర్పంచ్గా మందాల అబ్రహం బిఆర్ఎస్ ఎన్నికయ్యారు. సర్పంచులకు ఎన్నికైన వారికి ఎన్నికైన పత్రాలను రిటర్నింగ్ అధికారులు అం దజేశారు. అలాగే ఉపసర్పంచ్ ఎన్నికలను కూడా అది కారులు పూర్తి చేశారు. కౌంటింగ్ జరిగేంతవరకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సర్పంచులుగా ఎన్నికైన వారు గ్రామాల్లో టపాసులు పేల్చి ర్యాలీలు నిర్వహించారు.

## పంచాయతి పోరులో కాంగ్రెస్ హవా

*గూడూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త*

మండలంలో పంచాయతి పోరులో కాంగ్రెస్ అభ్యర్థులు విజయఢంకా మోగించి పైచేయిగా నిలిచారు. మండలంలో మొత్తం 41 గ్రామపంచాయతీలు ఉండగా రాజనపల్లి సర్పంచ్ స్థానం ఏకగ్రీవం కాగా మిగిలిన 40 పంచాయతీలకు గురువారం పోలింగ్ నిర్వహించారు. కౌంటింగ్ ప్రక్రియ అనంతరం 22 స్థానాలు కాంగ్రెస్, 11 స్థానాలు బిఆర్ఎస్, రెండు స్థానాలు బిజెపి, 4 స్థానాలు ఇండిపెండెంట్లు సర్పంచ్లుగా గెలుపొందారు. కాగా మట్టెవాడ గ్రామపంచాయతి సర్పంచ్ కౌంటింగ్కు సంబంధించి రాత్రి 9.20 వరకు కూడా ఫలితం వెలువడలేదని తెలిసింది. మండలంలోని గూడూరు, బొల్లెపెల్లి, మర్రివమిట్ట, సీతానాగారం, హనుమాన్తండా, అయోధ్యాపురం, చిన్నఎల్లాపురం, దామరవంచ, గాజులగట్టు, చక్రుతండా, చిర్రకుంటతండా, పడమటితండా, అప్పరాజుపల్లి, బొద్దుగొండ, తీగలవేణి, గన్యచకృతండా, కొల్లాపురం, మదనాపురం, పొనగోడు, దుబ్బగూడెం, జగన్నాయకులగూడెం పంచాయతీలలో కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థులు గెలుపొందగా ఏపూరు, హరిచందుతండా, ఊట్ల, ఎర్రకుంటతండా, తాళ్లపాటితండా, రాములుతండా, జంగుతండా, కోబల్తండా, గుండెంగ, లక్ష్మీపురం, తేజావత్రాంసింగ్తండాల్లో బిఆర్ఎస్, బ్రాహ్మణపల్లి, నాయకపల్లి గ్రామాల్ల బిజెపి, లైన్తండా, భూపతిపేట, వెంగంపేట, గోవిందాపురం గ్రామాలల్లో స్వతంత్ర అభ్యర్థులు సర్పంచ్లుగా గెలుపొందినట్లు తెలిసింది. కాగా వీటిని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఇదిలా ఉండగా కొన్ని గ్రామపంచాయతీల్లో ఉపసర్పంచ్ పదవులకు ఎన్నిక జరగగా కొన్ని పంచాయతీల్లో మరుసటిరోజుకు వాయిదా పడినట్లు తెలిసింది. కొన్ని పంచాయతీల్లో సర్పంచ్లుగా అతి స్వల్ప మెజారిటీతో గెలుపొందారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్

మంథని ప్రభాతవార్త;

రామగుండం కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం మంథని మండలం గుంజపడుగు, నాగారం, చిల్లపల్లి, వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్ల నిర్వహణ, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సదుపాయాలను పరిశీలించారు. ఓటింగ్ తరువాత, కౌంటింగ్ ప్రక్రియ, ఫలితాల వెల్లడి తరువాత కూడా ఎలాంటి అవాంఛనీయా సంఘటనలు, గొడవలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, శాంతియుతంగా సాగుతున్నదా అనే అంశంపై ప్రత్యక్షంగా ఆరా తీసిన కమిషనర్, పోలింగ్ అధికారులతో మాట్లాడి అవస రమైన సూచనలు అందించారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సంద ర్భంలో ఓటర్లతో కూడా కమిషనర్ మాట్లాడి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా



వెంటనే పోలీసు సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఎన్నికల శాంతి భద్రత కోసం పూర్తి స్థాయి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, ఓటర్లు భయ భ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

# దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

మంథని ప్రభాతవార్త;




దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూర కోటేష్ అన్నారు. గురువారం మంథని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మా గ్రామమైన లక్కేపూర్ గ్రామంలో ఎన్నికలో భాగంగా అందరూ కలిసికట్టుగా ఉండి గ్రామంలో ఎలాంటి గొడవలు రాకుండా ఎన్నికలు నిర్వహించాలని ఉద్దేశంతో ముందుకు వెళుతున్న తరుణంలో. పక్క గ్రామానికి చెందిన పర్వతాలు యాదవ్ అనే వ్యక్తి మా గ్రామంలోకి వచ్చి గొడలకు పాల్పడ్డాడని ఆయన ఆరోపించారు. ఎన్నికల అమలులో ఉండగా మా గ్రామంలో ఉన్న ప్రజలను ఓటర్లను మద్యం డబ్బులతో ప్రలభ పెడుతుండగా మా గ్రామస్తులంతా మా గ్రామంలో ఎందుకు ఇలా ప్రజలను ప్రలోభ చేస్తున్నారని అడగగా తన నోటికి వచ్చిన బూతులు తిట్టడంతో అట్టి విషయాన్ని మా గ్రామస్తులు మాకు తెలపడంతో మేము సంఘటన స్థలానికి వెళ్లి నిలదీశామని అన్నారు. అక్కడే ఉన్న పర్వతాలు యాదవ్ మమ్ములను తిట్టి కొట్టడం జరిగిందన్నారు. తెల్లవారుజామున తోటగోపయ్యపల్లి గ్రామంలో ఉండే మా కుటుంబ సభ్యుడు కూర శంకర్ ను అతని కుమారుడిని పంచాయతీకి అని పిలిచి తీవ్రంగా కొట్టడంతో తలకు తీవ్ర గాయాలు అయినట్లు వారు తెలిపారు. ఈ విషయంపై పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మంథని సీఐ ఎస్ఐలు తోటగోపయ్య పల్ల కి వెళ్లి సదరు వ్యక్తిని పోలీసులు తీసుకువస్తామనుకునే లోపు పోలీసుల పైకి దురుసుగా ప్రవర్తిస్తూ గ్రామస్తులందరినీ పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేపించడంతోపాటు పోలీసుల విధులకు ఆటంకం కలిగించారనీ తెలిపారు.. ఎన్నికల నిబంధన ప్రకారం రామగుండం కమిషనర్ పరిధిలో బిఎన్ఎస్ 163 అమలులో ఉండగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వాటికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపినప్పటికిని సదరు వ్యక్తి కావాలనే ఎన్నికలను ఇబ్బందికరంగా చేశాడని వెంటనే పోలీసులు అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు కాంగ్రెస్ పార్టీ సైతం అతడిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూర శంకర్, చాంద్ పాషా, కూర కుమార్, మంథని రవి తదితరులు పాల్గొన్నారు.

# మంథని మండలంలో సర్పంచులు వీరే

**-మూడు గ్రామాలు ఏకగ్రీవం ..31 గ్రామాలకు పంచాయతీ ఎన్నికలు**

**-తోట గోపయ్య పల్లిలో సర్పంచ్ తో సహా వార్డ్ మెంబర్లు ఏకగ్రీవం**

మంథని ప్రభాతవార్త;

మంథని మండలంలో 35 గ్రామపంచాయతీలు ఉండగా అందులో మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయిన విషయం తెలిసిందే. మూడు గ్రామపంచాయతీల లో తోటగోపయ్య పల్లి గ్రామంలో సర్పంచ్, వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ గ్రామంలో ఎన్నికల సందడి లేదు. నాగారం సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణరెడ్డి, మైదుపల్లి సర్పంచ్ పంతంగి లక్ష్మణ్, తోటగోపయ్య పల్లి సర్పంచ్ దొబ్బల రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా గురువారం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో విజేతలుగా వీరు నిలిచారు దీనిలో భాగంగా అడవి సోమనపల్లి సర్పంచ్ గట్టు దామోదర్ గౌడ్, బెస్తపల్లి సర్పంచ్ అరివెళ్ళి శ్రీనివాస్ భట్టుపల్లి సర్పంచ్ బూర గూండా స్వరూప, బిట్టుపల్లి గ్రామ సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్, చిల్లపల్లి గ్రామ సర్పంచ్ గోపు సంతోష్ కుమార్, చిన్న ఓదాల గ్రామ సర్పంచ్ నాగుల శారద రాజయ్య, దుబ్బపల్లి గ్రామ సర్పంచ్ ఎరవల్లి కృష్ణవేణి నరేష్ రావు, ఎక్లాస్ పూర్ గ్రామ సర్పంచ్ బొద్దు రజిత శ్రీనివాస్ , గాజులపల్లి గ్రామ సర్పంచ్ కారంగుల సుధాకర్ గోపాల్ పూర్ గ్రామ సర్పంచ్ మేడ రాజయ్య , గుమ్మనూరు గ్రామ సర్పంచ్ చెరుకు తోట సురేష్, కాకర్లపల్లి గ్రామ సర్పంచ్ కనవేణ కొమురయ్య ,కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య, ఖాన్ సాయి పేట గ్రామ సర్పంచ్ మెరుగు సురేష్, ఖానాపూర్ గ్రామ సర్పంచ్ సంగం అరుణ గట్టయ్య, లక్కేపూర్ గ్రామ సర్పంచ్ ఈసంపల్లి లక్ష్మ శ్రీనివాస్ , మల్లారం గ్రామ సర్పంచ్ పోట్ల లక్ష్మీ వెంకట్ , మల్లెపల్లి గ్రామ సర్పంచ్ లక్కాకుల సతనారాయణ, నగరంపల్లి గ్రామ సర్పంచ్ నాతరి లత, నాగేపల్లి గ్రామ సర్పంచ్ గుమ్మడి నరసయ్య, పోతారం గ్రామ సర్పంచ్ ఎద్ల ఆదిత్య, పుట్టపాక గ్రామ సర్పంచ్ కన్నూరి రాజబాబు, రచ్చపల్లి గ్రామ సర్పంచ్ కన్నమీన స్వప్న శ్రీనివాస్, సిరిపురం గ్రామ సర్పంచ్ గోదారి లక్ష్మ, సూరయ్యపల్లి గ్రామ సర్పంచ్ ఆర్ల నాగరాజు,ఉప్పట్ల గ్రామ సర్పంచ్ కాసిపేట వెంకటమ్మ, వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ తోట పోచయ్య, విలోచవరం గ్రామ సర్పంచ్ కొండా రవీందర రే, గా ఘన విజయం సాధించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నిష్పక్షపాతంగా పరిపాలన చేస్తామని వారు తెలిపారు.

## ప్రశాంతంగా పంచాయతి ఎన్నికల పోలింగ్

*గూడూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త*

జిల్లాలో తొలి విడతలో పంచాయతి ఎన్నికలు జరుగుతున్న గూడూరు మండలంలో గురువారం పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. మండలంలోని 41 గ్రామపంచాయతీల్లో 350 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా పోలింగ్ సిబ్బంది బుధవారం సాయంత్రమే అక్కడికి చేరుకొని గురువారం ఉదయం నిర్దేశిత సమయానికి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించారు. ఆయా గ్రామపంచాయతీల పంచాయతి కార్యదర్శుల ఆధ్వర్యంలో పోలింగ్ ప్రక్రియకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చిన దివ్యాంగులు, వృద్ధులు, నడవలేని వారిని వీల్‌చైర్ల సాయంతో సిబ్బందిపోలింగ్ కేంద్రాల వద్దకు తరలించారు. మండలంలో 350 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 48098 మంది ఓటర్లకు గాను 41397 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. దీని ప్రకారం మండలంలో 86 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికార వర్గాలు తెలిపాయి. అత్యధికంగా దుబ్బగూడెం గ్రామంలో 92.78 శాతం పోలింగ్ జరగగా అత్యల్పంగా రాజనపల్లి గ్రామంలో 65 శాతం ఓటింగ్ నమోదైంది.

మంథని వార్త



## ముత్తారంలో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్

**82.75శాతం ఓటింగ్ నమోదు**

ముత్తారం, ప్రభాతవార్త;

ముత్తారం మండలంలోని 15 గ్రామ పంచాయతీల ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా, మధ్యాహ్నం 1గంటకు ముగిసింది. మండలంలో మొత్తం 82.75 శాతం పోలింగ్ నమోదయ్యిందని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. మండలంలో 23,197 ఓటర్లు ఉండగా, ఇందులో 11,328 మంది పురుషులు, 11,868 మంది మహిళలు. కాగా, మొత్తం 19,195 ఓట్లు పోల్ అయ్యాయి. పోల్ అయిన ఓట్లలో 9,445 మంది పురుషులు, 9,750 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అధికారులు తెలిపారు. ఇందులో గ్రామాల వారిగా అడవి శ్రీరాంపూర్‌లో 2538, దరియాపూర్‌లో 338, హరిపురంలో 520, ఇప్పలపల్లిలో 620, జిల్లెల్లపల్లిలో 463, కేశనపల్లిలో 1865, ఖమ్మంపల్లిలో 1932, లక్కారంలో 1384, మచ్చుపేటలో 1109, ముత్తారంలో 2901, మైదంబండలో 1178, ఓడేడులో 1848, పారుపల్లిలో 1063, పోతారంలో 774, సీతంపేటలో 662 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని వివరించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు కల్పించారు.

## ముత్తారం సర్పంచ్‌లు వీరే

ముత్తారం, ప్రభాతవార్త;

ముత్తారం మండలంలో 15 గ్రామ పంచాయతీలకు మొదటి విడత పోలింగ్ గురువారం జరిగింది. ఇందులో ముత్తారం సుదాడి రవీందర్ రావు, ఖమ్మంపల్లి నక్క రాజేశ్వరీ, లక్కారం అత్తె చంద్రమోళి, సీతంపేట ఇండ్ల క్రిష్ణవేణి, జిల్లలపల్లి గద్దం రాజేశం, హరిపురం మెంగాని సమత, మైదంబండ బియ్యాని శివకుమార్, దరియాపూర్ రాపల్లి రాజయ్య, పోతారం ఊట్ల చరణ్, మచ్చుపేట చిలువేరు జ్యోతి, రామకృష్టాపూర్ తాని ప్రభాకర్, పారుపల్లి చొప్పరి సంపత్, అడవి శ్రీరాంపూర్ బొంతల అన్నపూర్ణ, కేశనపల్లి పెగడ తిరుమల, ఓడేడు పోతిపెద్ది కవిత సర్పంచ్‌లుగా విజయం సాధించారు.

## ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవ ర్యాలీలు నిషేధం

**జిల్లా ఎస్పీ.నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**

**తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని,కౌంటింగ్ కేంద్రల వద్ద ఎక్కువ మందిని ఉండకుండా చర్యలు తీసుకున్నామన్నారు.సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందని మొదటి విడత ఎన్నికల ఫలితాలు ప్రకటించినప్పటికీ, గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు,సభలు,బైక్ ర్యాలీలు,డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు. ఎం సి సి అమల్లో ఉన్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని , నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని తెలిపారు.ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.



## అద్దె చెల్లించకపోవడంతోనే
# వాటర్ ప్లాంట్‌ను మూసి వేసాం

ధర్మపురి ప్రభాతవార్త

ధర్మపురి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్న డాక్టర్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు గత కొన్ని సంవత్సరాల నుండి మున్సిపాలిటీ కార్యాలయానికి అద్దె చెల్లించకపోవడంతో కొద్ది రోజుల క్రితం ప్లాంట్ ను మూసివేసినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యాలయం ఆవరణలో వాటర్ ప్లాంట్ నిర్వాహకులు సుకుమార్ 2011 లో ఏర్పాటు చేశారని,ప్లాంట్ ను ప్రారంభించిన నుండి ఇప్పటివరకు అద్దె చెల్లించలేదని ప్రకటనలో తెలిపారు. బకాయి ఉన్న అద్దెను చెల్లించమని ప్లాంట్ వద్ద విధులు నిర్వహిస్తున్న గంగాధర్ కు సమాచారం ఇచ్చి,తమ యజమానికి సమాచారం ఇమ్మని సూచించినప్పటికీ, నిర్వాహకుల నుండి ఎలాంటి స్పందన రాలేదని, దాంతో మున్సిపల్ కార్యాలయానికి లభించే ఆదాయం కోల్పోవాల్సి వస్తుందనే ఉద్దేశంతో మూసి వేయడం జరిగిందని,ఇందులో ఎలాంటి రాజకీయ నాయకుల ఒత్తిడికి తావులేదని పేర్కొన్నారు. ఇట్టి విషయాన్ని సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు వ్యతిరేకిస్తూ, వాహన పార్కింగ్ టెండర్ బకాయిల గురించి ప్రశ్నిస్తున్నారని, పార్కింగ్ టెండర్ బకాయిలను సైతం వసూలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని ప్రకటనలో పేర్కొన్నారు. బకాయి దారులకు నోటీసులు ఇవ్వడం జరిగిందని, వారి నుండి స్పందన రాకుంటే పోలీసులకు సైతం ఫిర్యాదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామానికి చెందిన ఏ.సుగుణ కు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 1లక్ష 20 వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అందజేశారు వెంట నాయకులు నక్కల రవీందర్ రెడ్డి రౌతు గంగాధర్ తదితరులు ఉన్నారు.

## అంతరాయాలు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగాలి..

### -సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి
### -పోలీంగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో*

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఘనపురం, రేగొండ, మొగుళ్లపల్లి మండలాల్లో ఏర్పాటు చేసిన వివిధ పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రాల్లో సాగుతున్న పోలింగ్ సరళిని సమీక్షించి, పోలింగ్ స్థావరాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.అలాగే, పోలింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న హుసేన్‌నాయక్

*గూడూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త*

జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ పంచాయతి ఎన్నికల్లో తన స్వగ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలో పంచాయతి ఎన్నికల తొలివిడత పోలింగ్ గురువారం జరిగింది. మండలంలోని మచ్చర్ల గ్రామపంచాయతి శివారు తావుర్యతండాకు చెందిన హుసేన్‌నాయక్ సతీసమేతంగా నిరాడంబరంగా తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. మచ్చర్లలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి తరలివెళ్లిన హుసేన్‌నాయక్ సాధారణ ఓటర్లతో పాటు క్యూలైన్‌లో నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎస్టీ కమీషన్ సభ్యుడుగా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పర్యటిస్తూ బిజీబిజీగా ఉండే హుసేన్‌నాయక్ పంచాయతి ఎన్నికల సందర్భంగా గత మూడు రోజులుగా తావుర్యతండాలోనే తన నివాసంలో ఉంటున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

### అధిక సర్పంచ్‌లు కాంగ్రెస్‌కే
### 2వ స్థానంలో బిఆర్ఎస్,3వ స్థానంలో బిజేపి

*నెల్లికుదురు,డిసెంబర్ 11, ప్రభాతవార్త*

తొలివిడుత స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో ఎక్కువ మొత్తం కాంగ్రేస్ సర్పంచ్‌లు ఎన్నికకాగ,బిఆరఎస్‌తోపాటు బిజేపికి కొన్ని గ్రామసర్పంచ్‌లను గెలుపొందాయి,మొత్తంగా మండలంలో కాంగ్రేస్ పార్టీ హావా కొనసాగింది.గ్రామ పంచాయతీల వారిగా ప్రటించిన సర్పచ్‌ల ఫలితాల్లోకి వెళితే......కాంగ్రేస్ పార్టీ గెలు పొందిన సర్పంచ్‌లు 1) నెల్లికుదురు పులి వెంకన్న కాంగ్రేస్ 2)వావిలాల గోగుల మమత కాంగ్రేస్ 3) బంజర మాలోతు బాలక్రిష్ణ కాంగ్రేస్ 4)నల్లగుట్ట తండ గుగులోతు హేమలత కాంగ్రేస్ 5) హనుమాన్‌నగర్ తండ గుగులోతు అశోక్ కాంగ్రేస్ 6)జామ్ల తండ గుగులోతు సోమన్న కాంగ్రేస్ 7) దుర్గా భవాణితండ భూక్య వీరన్న కాంగ్రేస్ 8) హేమ్లా తండ గుగులోతు అరుణ కాంగ్రేస్ 9)బడితండ భిలావత్ ధనమ్మ ఇండిపెండెంట్ 10) సొళ్ళతండ గుగులోతు సుజాత కాంగ్రేస్ 11) పార్వతమ్మ గూడెం ఎదెళ్ళ పూలమ్మ (సర్పంచ్ ఏకగ్రీవం) 12) సీతరాం పురం ధరావత్ బాస్కర్ కాంగ్రేస్ 13) వస్రాం తండ గుగులోతు కరుణ కాంగ్రేస్ 14) రాజ్యతండ ధరావత్ విజయ కాంగ్రేస్ 15) బోటిమీదితండ జాటోతు రాంసింగ్ ఇంటిపెండెంట్ 16) రాజులకొత్తపల్లి కొండ జనార్ధన్‌రెడ్డి బిఅర్ఎస్ 17) బ్రాహ్మణకొత్తపల్లి చిర్ర యాకాంతం గౌడ్ బిఅర్ఎస్ 18) నర్సింహులగూడెం గొడుగు జ్యోతి బిఅర్ఎస్ 19) రామన్నగూడెం బండి శ్రీను బిఅర్ఎస్ 20) రత్తిరాంతండ గుగులోతు సుజాత బిజేపి 21) మేచరాజుపల్లి పెద్దతండ బానోతు సుధారాణి బిజేపి 22) నైనాల యాసం రమేస్ బిఅర్ఎస్ 23)కాశ్యతండ బోడ నర్సింహా బిఅర్ఎస్ 24) ఎర్రబెల్లిగూడెం గుండెబోయిన ఉషారాణి కాంగ్రేస్ రెబల్ 25) శ్రీరామగిరి మాదిరి ప్రశాంత్ కాంగ్రేస్ 26) ఆలేరు నాయిని పద్మ కాంగ్రేస్ 27) మేచరాజుపల్లి తూర్పాటి శంకర్ బిఅర్ఎస్ 28) రావిరాల కత్తుల కళ్యాణి కాంగ్రేస్ 29) మదనతూర్తి వడ్లకొండ రాధ బిఅర్ఎస్ 30) కాచికల్ ఇట్టె లీల కాంగ్రేస్ 31) మునిగలవీడు బొల్లికొండ చైతన్య కాంగ్రేస్ గెలిపొందినట్లు సమాచారం.

## టాస్‌లో గెలుపొందిన ఎల్లారెడ్డిగూడెం సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి

*రఘునాథపల్లి, డిసెంబరు 11 ప్రభాతవార్త :*



తొలిదశ స్థానిక సంస్థల ఎన్నికల్లో రఘునాథపల్లి మండలంలోని ఎల్లారెడ్డి గూడెం గ్రామంలో గురువారం పోలింగ్ నిర్వహించగా గ్రామంలో మొత్తం 473ఓట్లు ఉండగా 427 ఓట్లు పోలయ్యాయి. అందులో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గంపల నరసయ్యకు 210రాగా, స్వతంత్ర అభ్యర్థి గడ్డం జోజికి 210ఓట్లు పోల్ అయ్యాయి. అందులో 7ఓట్లు చెల్లకుండా పోయాయి. దీంతో ఇద్దరికీ సమానంగా ఓట్లు పోల్ కావడంతో అభ్యర్థులు రీకౌంటింగ్ చేయాలనీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కోరగా ఎన్నికల అధికారులు మళ్లీ కౌంటింగ్ చేయగా మళ్లీ ఇద్దరికీ సమానంగా ఓట్లు పోలైనట్లు అధికారులు లెక్క తెల్చారు. దీంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎన్నికల నిబంధన మేరకు టాస్ వేయగా స్వతంత్ర అభ్యర్థి గడ్డం జోజి గెలుపొందినట్టు ఎన్నికల అధికారుల ప్రకటించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందబస్తు ఏర్పాటు చేశారు.

## బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ పీజీ తరగతులు వాయిదా

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 11 ప్రభాతవార్త :*

ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ స్టడీ సెంటర్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈనెల 14న జరిగే పీజీ మొదటి సంవత్సరం తరగతులను గ్రామ పంచాయితీ ఎన్నికల కారణంగా వాయిదా వేయడం జరిగిందని కోఆర్డినేటర్ సుంకరి జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.




## అవకాశం ఇవ్వండి..
# అభివృద్ధి చేసి చూపిస్తా
### -సర్పంచ్ అభ్యర్థిని నల్ల నీరజ సతీష్ రెడ్డి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ప్రజాసేవ చేయాలనే సంకల్పం, అభివృద్ధి చేయాలనే ఆకాంక్ష తప్ప, తమకు ఎలాంటి స్వార్థపూరిత లక్ష్యాలు లేవని, ఆశీర్వదించి అవకాశమిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని గొల్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిని నల్ల నీరజసతీష్ రెడ్డి అన్నారు. స్పానర్ గుర్తుపై పోటీచేస్తున్న తను ప్రచారంలో ప్రత్యర్థుల కన్నా ముందున్నారు. దూకుడుగా దూసుకెళుతున్నారు. ఎన్నికల గుర్తుకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ చేతులు జోడించి ప్రచారం చేసే రొటీన్ పద్ధతిలో కాకుండా ప్రతి ఓటరును కలుస్తున్నారు.గ్రామ సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉందని గ్రామానికి ఏం చేస్తామనే విషయాన్ని స్పష్టం చేస్తున్నారు.గ్రామం లో హైమాస్ లైట్లు,డ్రైనేజీ వ్యవస్థను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారం అవసరం అయిన చోట సీసీ రోడ్లు వేసి శాశ్వత పరిష్కారం చూపిస్తానని ఆమె హామీ ఇస్తూ ప్రజల మద్ధతును కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు.తాను ప్రజా సంక్షేమమే ధ్యేయంగా గ్రామాభివృద్ధి కోసం నిజాయితీగా ప్రజాసేవ చేసి గ్రామాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో వచ్చానన్నారు. ఆదరించి ఆశీర్వదిస్తే ప్రజలు గుర్తుంచుకునేలా ప్రజాసేవ చేస్తానని, ధీర్ఘకాలిక ప్రయోజనం కలిగించే అభివృద్ధి పనులు చేస్తానని నల్ల నీరజ సతీష్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు.స్పానర్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు.

## మాజీ సర్పంచ్‌కు పరామర్శ

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని కీచులాటపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఇరుగురాల మల్లమ్మ ను సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి గురువారం పరామర్శించారు. సిపిఐ పార్టీ జగిత్యాల జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ తల్లి ఇరుగురాల మల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న సీనియర్ నాయకుడు సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాజీ సర్పంచ్ ఇరుగురాల మల్లమ్మ ను పరామర్శించి అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సిరిసిల్ల జిల్లా కార్యదర్శి సుదర్శన్, జగిత్యాల జిల్లా మాజీ సిపిఐ కార్యదర్శి బోయిని అశోక్ , నాయకులు జుట్టు శేఖర్ ,వేముల మల్లేశం రామగిరి రాజశేఖర్ ,చింటూ ,జుట్టు సాగర్, ఆకాష్ ,రామగిరి లచ్చయ్య, మోదుంపల్లి పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలు సందర్శించిన ఎస్పీ

*గూడూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త*

గూడూరులోని రెండు పాఠశాలల ప్రాంగణాల్లో నిర్వహిస్తున్న పంచాయతి ఎన్నికల పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ గురువారం సందర్శించారు. తొలి విడతలో పంచాయతి ఎన్నికలు జరుగుతున్న గూడూరు మండలంలో గురువారం పర్యటించిన ఆయన పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు కృషి చేయాలని కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పలువురు సిఐలు, ఎస్ఐలు, సిబ్బందితో ఆయన మాట్లాడి పలు సూచనలు చేసారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కొరకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు.



# ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:





మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించినట్లుఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. రామడుగు మండలం వెదిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని, గంగాధర మండలం కురిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని, గంగాధర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని, కొత్తపల్లి మండలం బద్దిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని గురువారం కలెక్టర్ సందర్శించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీలో ఉన్న సర్పంచి, వార్డు సభ్యుల అభ్యర్థుల జాబితాను పరిశీలించారు. గ్రామ పంచాయతీల పరిధిలో ఓటర్ల సంఖ్య పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఒకటి తర్వాత ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రం గేటు లోపలికి అనుమతించకూడదనీ కలెక్టర్ అక్కడి ఎన్నికల అధికారులను ఆదేశించారు.

# ఎన్నికలలో అత్యుత్సాహంగా పోలీసుల పనితీరు

విలేకరుల ఫోన్ దౌర్జన్యంగా లాక్కున్న పోలీసులు

విలేకరులు అయితే ఏందని పోలింగ్ కేంద్రాల వద్దకు రానివ్వని పోలీసులు

కొలిమికుంట పోలింగ్ కేంద్రం వద్ద వికలాంగులకు సౌకర్యాలు లేక ఇబ్బందులు

పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించని అధికారులు

**చొప్పదండి, ప్రభాతవార్త,**



మండలంలో గురువారం నిర్వహించిన సర్పంచ్ ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు అత్యుత్సాహ ప్రదర్శన కనబరచారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు సహకరించకుండా బెదిరింపులు చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల వద్దకు విలేకరులు పోలింగ్ సరళి సమాచారం తెలుసుకుందామని వెళితే కేంద్రాల వద్దకు విలేకరులు అసలే రావద్దని బెదిరించి పంపించారు. కొలిమికుంట పోలింగ్ కేంద్రం వద్దకు విలేకరు వెళ్లి ఎన్నికల సరళి ఫోటోలు తీసుకుందామని కేంద్రం ముందుకు వెళ్లగా అక్కడ ఉన్న పోలీస్ సిబ్బంది బెదిరించి వాగ్వానికి దిగారు. విలేకరి తనకున్న ఐడి కార్డు చూపించిన విలేకరులు ఇక్కడికి వచ్చే అవసరం లేదని ఫోటోలు తీయవద్దని బెదిరించారు. అక్కడున్న ఓటర్లు వికలాంగులు పోలింగ్ కేంద్రాల వద్ద తగిన సౌకర్యాలు లేవని సమాచారంతో వెళ్లిన రిపోర్టర్ పై పోలీసులు దౌర్జన్యం చేస్తూ ఫోను లాక్కున్నారు. అక్కడున్న గ్రామస్తులు చెప్పిన వినకుండా ఏమి చేస్తారో చేసుకోండి అని బెదిరించారు. మండల రిపోర్టర్లు అందరు పోలింగ్ కేంద్రం వద్ద కు వెళ్లి స్థానిక ఎస్ఐ నరేష్ రెడ్డి సమాచారం అందించగా పోలింగ్ కేంద్రకు వచ్చి అక్కడున్న పోలీస్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి విలేకరి ఫోన్ ఇప్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు ప్రజలు, ఓటర్లను పోలీసు సిబ్బంది ఇబ్బందులకు గురి చేశారని చర్చించుకుంటున్నారు. విలేఖరి ఫోన్ లాక్కున్న పోలీస్ పై ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మండల విలేకరులు డిమాండ్ చేశారు.

# ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు

## మండలంలో 77.3 శాతం పోలైన ఓట్లు.

మెట్ పల్లి,ప్రభాతవార్త:





మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మెటుపల్లి మండలంలో 22 గ్రామాల్లో గురువారం జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డుసభ్యుల ఎన్నికల్లో 77.3 శాతం ఓట్లు పోలవగా, ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.మండలంలో మొత్తం 36039 ఓటర్లు ఉండగా..27859 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మండలంలో నూతనంగా ఎన్నికయిన సర్పంచ్ ల వివరాలు గ్రామాల వారిగా క్రింది విధంగా ఉన్నాయి..1) ఏఎస్ఆర్ తండాగుగ్గవత్ సురేందర్, 2)ఆత్మకూర్చిట్యాల రాజారాం,3)ఆత్మనగర్చిలివేరి విజయ,4) బండలింగాపూర్కనగందుల లక్ష్మి ,5)వెల్ల కొండాపూర్బాస లాస్య,6) చౌలమద్దికనక భారతి,7)జగ్గసాగర్,8)కేసీఆర్ తండాగుగ్గవత్ మంజుల,9) కొనరావుపేట మారు గంగారెడ్డి,10)కొండ్రికర్లగంట రాజేశ్వర్,11)మేడిపల్లికదారి రాజేష్, 12)మెట్ల చిట్టాపూర్సుంకేట అరుణ,13)పాటి మీదితండాహాపావత్ రాజు,14)పెద్దాపూర్చేపూరి సుమలత,15)రాజేశ్వరరావు పేటకాట లక్ష్మి,16)రామలచ్చక్కపేట పేటగోపిడి భాగ్యలక్ష్మి,17)రామారావుపల్లె ఆర్.రాజకుమార్,18)రంగారావుపేటగుర్రం బాలరాజు,19)సత్తక్కపల్లెపొట్టపల్లి మహేందర్,20)వెల్లుల్లగూడూరి తిరుపతి ,21)వేంపేటగోరుమంతుల ప్రవీణ్ కుమార్,22)విట్టంపేట ఆరేళ్ళ లత లు ఎన్నికల్లో గెలుపొందినట్లు ఆయా గ్రామాల పరిధి ఎన్నికల అధికారులు ప్రకటించారు.

## ప్రజల ఆశీర్వాదంతోనే మంత్రిని అయ్యాను

**రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి,ప్రభాతవార్త





పలుమార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ, ధర్మపురి నియోజకవర్గ ప్రజల వెంట ఉన్నానని, వారి ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర మంత్రిని అయ్యానని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం రాత్రి వివిధ గ్రామాలకు చెందిన బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, మంత్రి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీపీ సొల్ల భీమన్న , బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మొగిలి శేఖర్ తో పాటు, జైన ప్రాథమిక వ్యవసాయ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు సొల్ల నరేష్, రైస్ మిల్ వ్యాపారులు, మాజీ వార్డు సభ్యులు, ఇతర నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరికల అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,గత 2009 సంవత్సరం నుండి ధర్మపురి నియోజవర్గ ప్రజల సంక్షేమం కోసం పోరాటం చేస్తూ వచ్చానని, గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించారని, ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇంతవరకు తన వెంట ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు తన మీద విశ్వాసంతో నూతనంగా చేరిన నాయకులకు,కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ రైతుల సంక్షేమం కోసం రోళ్ల వాగు అభివృద్ధితోపాటు లిఫ్ట్ ల నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ నాయకులు కేవలం కమిషన్ల కోసమే ప్రాజెక్టులు కట్టారని ఆరోపించారు. రానున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్,జక్కు రవీందర్, చీపిరిశెట్టి రాజేష్, సింహరాజు ప్రసాద్ పాల్గొన్నారు.

## మల్యాల గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు...

**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రణవ్**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



గురువారం ఇల్లందకుంట మండలం మల్యాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆలూరి శ్రీను, పలువురు బిఆర్ఎస్, బిజెపి నాయకులు పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ప్రణవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ... ఈ నెల 17న జరిగే గ్రామ పంచాయతీ మూడవ విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి అధిక స్థానాలు వచ్చేలా కృషి చేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు. పని చేసే ప్రభుత్వం అధికారంలో ఉందని, అధికార పార్టీకి ఓటు వేయడం ద్వారా అభివృద్ధికి దోహదపడే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.